AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

epaper.aakshitha.com
akshithanews
akshithatelugudaily
శనివారం 26, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 182 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra
చీఫ్ ఎడిటర్ : యం.దాస్

*"He has made everything beautiful in its time"*
*(Ecclesiastes 3:11)*

# Jonnada's & Mathangi's *Wedding Invitation*



## Prashanth Jonnada
Msc., UK

With

## Dr. Spoorthi
BDS

*On one of the most Special days of your life.*
*Best of Luck for a happy and prosperous*
*Wedding two people who truly deserve each other...*

**Date & Timings :**
**On Saturday, 26.04.2025 @ 10.30 am**

**Venue :**
## KLCC CONVENTIONS
12-6/1/2, NH 44, Shamshabad, Ranga Reddy Dist., Hyderabad.

*Invite's By :*



**Mr. Jonnada Santhosha - Mr. Jonnada Joseph**
**Bro. Jonnada Jeshwanth Kumar**
**Cont. 9848392433, 9346409929, 80963 58431**



**Mr. Das Mathangi - Mrs. Vijaya Kumari**
**Mr. Srujan Kumar - Mrs. Steffi**
**Cont. 9000 556 444, 9493 556 444**

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

SPOORTHI PUBLICATIONS
Akshitha Group of News Papers

SPOORTHI EMPOWERING SKILLS
(Spoorthi Yuvajana Sangham)
Hyderabad, Telangana

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం

## వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు

## బీఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్‌డీఎస్ఏ రిపోర్టు రావడంతో బీఆర్ఎస్‌పై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇచ్చిన నివేదికను చూసి బీఆర్ఎస్ నేతలు సిగ్గు పడాలంటూ మండిపడ్డారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నామని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారని.. ఎన్‌డీఎస్ఏ నివేదిక చూసి బీఆర్ఎస్ సిగ్గుపడాలన్నారు. 'మీరే డిజైన్ చేశారు.. మీరే కట్టారు.. మీరుండగానే కూలిపోయింది' అని తెలిపారు. మేడిగడ్డ సుందిళ్ళ నిరుపయోగంగా ఉన్న రికార్డు స్థాయిలో పంటలు పండాయని తెలిపారు. అబద్ధాలు తప్పులపై బతకాలని బీఆర్ఎస్ అనుకుంటోందని.. అది కుదరదని స్పష్టం చేశారు. నిర్మాణం చేసిన వాళ్ళు.. చేయించిన వాళ్ళు రైతులకు ద్రోహం చేశారని ఆరోపించారు. ఎన్‌డీఎస్ఏను రేవంత్ రెడ్డినో.. నేనో వేసింది కాదు. దేశంలో బెస్ట్ ఎక్స్‌పర్ట్స్ ఎన్‌డీఎస్ఏలో ఉన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడే ఎన్‌డీఎస్ఏ వచ్చిందని చెప్పుకొచ్చారు. కాళేశ్వరంతో అద్భుతాలు సృష్టిస్తున్నాము అని చెప్పి లక్ష కోట్ల ప్రాజెక్ట్ కట్టారు..కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు.

# సిద్దిపేటకు తెలంగాణకు పేగుబంధం

## ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు

## యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు





**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

: తెలంగాణ ఉద్యమానికి సిద్దిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్దిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..నాడు సిద్దిపేట నుంచే కేసీఆర్ సైకిల్ యాత్ర చేపట్టి వరంగల్ సభకు ఊళ్లకు ఊళ్లు కదిలించారని గుర్తుచేశారు. చాలా పార్టీలు పుడుతుంటాయి, పోతుంటాయి.. కానీ బీఆర్ఎస్ మాత్రం లక్ష్యాన్ని ముద్దాడిందని తెలిపారు. కేసీఆర్ అనే ఒక గొంతు కోట్ల గొంతుకలను ఏకం చేసిందన్నారు. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల ప్రభుత్వం, ఇప్పుడు ఏడాదిన్నర ప్రతిపక్షం.. ఏ పాత్ర అయినా బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ పక్షమేనని స్పష్టం చేశారు. లంకలో రావణుడి అరాచకాలను అరికట్టడానికి ఆనాడు రామదండు కదిలింది. నేడు మన రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలను ఎదిరించడానికి ఈ గులాబీ దండు కదిలిందని చెప్పారు. 'కాశ్మీర్‌లోని పెహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారికి 2 నిమిషాలు శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఈరోజు మన సిద్దిపేట నుంచి పాదయాత్రలో బయలుదేరిన విద్యార్థి యువ మిత్రులకు, ఉద్యమకారులకు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అందరికీ శిరస్సు వంచి నమస్కారం తెలియజేస్తున్నా. 44 డిగ్రీల ఎండను కూడా లెక్క చేయకుండా 1500 మంది ఈనెల 27న వరంగల్‌లో జరగబోయే పార్టీ రజతోత్సవం కోసం స్వచ్ఛందంగా తరలివచ్చిన మీకు హృదయపూర్వక శుభాకాంక్షలు.

# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

## ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం

## శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

పహల్‌గామ్ ఉగ్ర దాడి వెనుక వ్యూహం దేశ ప్రజలను చీల్చడం అని, ఉగ్రవాదాన్ని శాశ్వతంగా ఓడించేందుకు భారత్ సంఘటితంగా నిలవడం తప్పనిసరి అని లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ శుక్రవారం ఉద్ఘాటించారు. 'అది దుర్భర విషాదం. ఏమి జరుగుతోందో తెలుసుకుని, సాయం చేయడానికి ఇక్కడికి వచ్చాను. జమ్మూ కాశ్మీర్ ప్రజలు అందరూ ఈ భీకర దాడిని ఖండించారు. వారు దేశానికి పూర్తి మద్దతు ప్రకటించారు' అని రాహుల్ శ్రీనగర్‌లో విలేకరులతో చెప్పారు. శుక్రవారం ఉదయం శ్రీనగర్ చేరుకున్న కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ క్షతగాత్రుల గురించి వాకబు చేయడానికి బాదామిబాఘ్ కంటోన్మెంట్‌లో ఆర్మీ 92 బేస్ ఆసుపత్రిని సందర్శించారు. 'క్షతగాత్రుల్లో ఒకరిని పరామర్శించాను. తక్కినవారు వెనుకకు వెళ్లిపోయినందున వారిని కలుసుకోలేకపోయాను. కుటుంబ సభ్యులను కోల్పోయిన ప్రతి ఒక్కరికీ నా సానుభూతి. దేశం సంఘటితంగా నిలుస్తున్నదని ప్రతి ఒక్కరికీ తెలియాలని అనుకుంటు-న్నా' అని రాహుల్ చెప్పారు. గురువారం ఢిల్లీలో జరిగిన అఖిల పక్ష సమావేశం గురించి రాహుల్ ప్రస్తావిస్తూ, మొత్తం ప్రతిపక్షాలు ఉగ్ర దాడిని ఖండించాయని, ప్రభుత్వానికి దన్నుగా ఉన్నాయని తెలిపారు. రాహుల్ జెకె లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాను కూడా కలుసుకున్నారు. పహల్‌గామ్‌లో పరిణామాల గురించి ఆయనకు వారిద్దరు వివరించారు. 'మా పార్టీ వారికి మద్దతు ఇవ్వబోతున్నదని వారిద్దరికీ హామీ ఇచ్చాను' అని రాహుల్ తెలియజేశారు. రాహుల్ అంతకుముందు వర్తకుల ప్రతినిధివర్గాన్ని, విద్యార్థుల నాయకులను, పర్యాటక రంగానికి సంబంధించినవారిని కలుసుకున్నారు.

# పాక్ పౌరుల జాబితా పంపండి

## రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం

## అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు

## కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

**న్యూఢిల్లీ, , అక్షిత ప్రతినిధి :**

ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాలను కోరారు. ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు. అప్పుడే వారి వీసాల రద్దుకు అవకాశం ఉంటుందన్నారు. గతంలో భారత్ సార్క్ వీసా పొడిగింపు పథకం కింద చాలా మంది పాక్ జాతీయులకు భారత్‌లో పర్యటించే అవకాశాలను కల్పించారు. ఈ ప్రోగ్రామ్ కింద భారత్‌లో ఉన్న ఎవరైనా సరే 48 గంటల్లో దేశాన్ని వీడాలని కేంద్రం ఆదేశాలు జారీ చేసింది. పహల్గాంలో ఉగ్రదాడి అనంతరం భారత్, పాకిస్థాన్ దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఇరు దేశాలు పోటా పోటీగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. అలాంటి వేళ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులను వెంటనే వెనక్కి పంపాలని కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకొంది. దాంతో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. శుక్రవారం దేశంలోని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయన స్వయంగా ఫోన్ చేసి.. వారికి ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. మీ మీ రాష్ట్రాల్లో నివసిస్తున్న పాకిస్థానీయులను గుర్తించి.. వారిని వెంటనే పాకిస్థాన్ పంపాలని సూచించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడిలో పాకిస్థాన్ ప్రమేయం ఉందని భారత్ తగిన ఆధారాలను సేకరించింది. అందుకు సంబంధించిన ఆధారాలను ఇప్పటికే వివిధ దేశాలకు చెందిన విదేశీ కార్యదర్శులకు భారత విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ అందజేశారు. మరోవైపు భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు 48 గంటల లోపు దేశం విడిచివెళ్లాలంటూ ఆదేశించింది. దీంతో ఇప్పటికే భారత్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్న పాకిస్థానీయులు.. స్వదేశం వెళ్లేందుకు అటారీ సరిహద్దు వద్ద క్యూ కట్టారు. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాకిస్థానీయులను సైతం భారత్‌ను పంపేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. అందులోభాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఫొన్ చేసి.. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వివరించారు. జమ్మూ కాశ్మీర్‌లో అనంతనాగ్ జిల్లాలోని పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనపై కేంద్రం సీరియస్ అయింది. అందులోభాగంగా పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో భారత్‌లో పర్యటిస్తున్న పాకిస్థానీయులకు జారీ చేసిన వీసా గడువు ఏప్రిల్ 27వ తేదీతో ముగిస్తుందని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ లోపు వారంతా దేశం వీడి వెళ్లవలసి ఉంటు-ందని పేర్కొంది. దీంతో భారత్‌లో పర్యటిస్తున్న అనేక మంది పాకిస్థాన్ జాతీయులు పంజాబ్‌లోని అటారీ వాఘా సరిహద్దు ద్వారా తమ దేశానికి తిరిగి ప్రయాణమయ్యారు. తమ బంధువులను కలుసుకునేందుకు తాము 45 రోజుల వీసా గడువుపై భారత్‌కు వచ్చామని వారు పేర్కొన్నారు. అంతేకాదు.. ఈ ఉగ్రదాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కేంద్రం ఆదేశాల నేపథ్యంలో అటారీ-వాఘా సరిహద్దును అధికారులు మూసివేసిన విషయం విదితమే. అలాగే న్యూఢిల్లీలోని పాకిస్థాన్ రాయబారి కార్యాలయంలోని దౌత్యవేత్తతోపాటు- మిగిలిన అధికారులు దేశం వీడి వెళ్లాలని ఆదేశించింది. అందుకోసం వారికి వారం రోజుల గడువు విధించింది. ఏప్రిల్ 22వ తేదీ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించారు. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ విషయంలో భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. పాకిస్థాన్‌కు సింధు జలాలను నిలిపివేసింది. అలాగే అటారీ సరిహద్దును మూసి వేసింది. ఈ ఘటన జరిగిన వెంటనే ప్రధాని మోదీ అధ్యక్షతన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. దాదాపు 3 గంటల పాటు- జరిగిన ఈ భేటీలో కీలక నిర్ణయాలు తీసుకొంది.

# ఉగ్రదాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ





## ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, ఎంపి ఒవైసీ, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ పీపుల్స్ ప్లాజా నుంచి నెక్లెస్ రోడ్, ఇందిరా గాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తుల ప్రదర్శన చేపట్టారు.. ర్యాలీలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నాయి.. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. పర్యాటకులపై దాడి చేసి చంపడం తీవ్రమైన ఘటన.. అందరం ఒక్క-టై తీవ్రవాదంపై పోరాడాలి.. భారత ప్రభుత్వం తీసుకునే ప్రతి చర్యకు మద్దతు ఇవ్వాల్సిన సమయం ఇది.. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి.. దాడులకు పాల్పడిన వారికి తగిన బుద్ధి చెప్పాలి.. పార్టీలకు అతీతంగా పని చేయాలి.. తీవ్రవాదాన్ని అంతం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.



# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హెచ్ఐసీసీలోని నోవాటెల్ వేదికగా తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో 'భారత్ సమ్మిట్' జరుగుతోంది. పెట్టుబడులు, న్యాయం, అహింస, ప్రపంచ శాంతి లక్ష్యంగా దీన్ని నిర్వహిస్తున్నారు. వివిధ దేశాల నుంచి ప్రతినిధులు తరలివచ్చారు. భారత్ సమ్మిట్‌కు వచ్చిన విదేశీ ప్రతినిధులకు ఘనస్వాగతం లభించింది. తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా కళాకారులు, పలువురు కాంగ్రెస్ నేతలు స్వాగతం పలికారు. బోనాల డప్పులు, సాంస్కృతిక కార్యక్రమాలతో సదస్సుకు వారిని ఆహ్వానించారు. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలకు విదేశీ ప్రతినిధులు మంత్రముగ్ధులయ్యారు. భారత్ సమ్మిట్ - 2025 లో డెలిగేట్స్ సదస్సులో సమాచార పౌర సంబంధాలు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిపాల్గొన్నారు. ఎంపీ లు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఫిన్ ల్యాండ్, థాయ్ లాండ్, బ్రిటన్ తదితర దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. మాజీ కేంద్ర మంత్రి దిగ్విజయ్ సింగ్ ఈ.సదస్సుకు సమన్వయ అధికారిగా వ్యవహరించారు.



# కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన

## సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

:కొల్లేరుపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. కొల్లేరు సరిహద్దులపై మరోసారి పరిశీలన జరపాలని సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీకి జస్టిస్ బీఆర్. గవాయి ధర్మాసనం ఆదేశాలు ఇచ్చింది. కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యంపై తనిఖీ జరపాలని కేంద్ర సాధికార కమిటీకి సూచించింది. కొల్లేరులో ప్రైవేటు భూములను నోటిఫై చేయడంపై ప్రైవేటు మత్స్యకారుల సంఘం సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొల్లేరు ప్రస్తుత స్థితిపై నివేదిక అందించాలని సీఈసీకి ఆదేశాలు ఇచ్చింది. ఏపీ వెట్ ల్యాండ్ స్టేట్ అథారిటీ సుప్రీంకోర్టు ఆదేశాలను సరిగా అమలు చేస్తున్నారో లేదోనని నివేదిక ఇవ్వాలని చెప్పింది. కొల్లేరు సరిహద్దులను పరిశీలించాలి, నేషనల్ వైల్డ్ లైఫ్ బోర్డు స్టాండింగ్ కమిటీ- తీర్మానాలను, కొల్లేరు సరిహద్దులపై ఆర్ సుకుమార్ కమిటీ- ఇచ్చిన నివేదికను పరిశీలించి సమస్యను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని సూచించింది. వన్యప్రాణుల సంరక్షణ చట్టంకు అనుగుణంగా కొల్లేరు వన్యప్రాణుల అభయారణ్యం నోటిఫై చేశారా ? కొల్లేరులో ఉన్న ప్రైవేటు భూ యజమానుల హక్కులను ఎలా సెటిల్ చేశారు. 12 వారాల్లోగా సుప్రీంకోర్టులో నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# 8న విశాఖలో తలసేమియా రన్

**విజయవాడ, అక్షిత ప్రతినిధి :**

తలసేమియా బాధితుల కోసం మే 8న విశాఖ ఆర్కే బీచ్ రోడ్డులో 3కె, 5కె, 10కె రన్ నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి తెలిపారు. తలసేమియా బాధితులకు అండగానిలవాలని సంకల్పించామని అన్నారు. విజయవాడలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ఓ గొప్ప లక్ష్యం కోసం ఈ రన్‌ను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఇందులో పాల్గొని తలసేమియా బాధితులకు అండగా వుంటామన్న భరోసా కల్పిద్దామని పిలుపునిచ్చారు. ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పన వంటి కార్యక్రమాలు చేస్తున్నాం. చాలా మందికి తలసేమియా వ్యాధి గురించి అవగాహన ఉండదు. ఈ వ్యాధి బాధితుల కోసం 25 పడకలతో తలసేమియా సెంటర్ ప్రారంభించాం. ఈ వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రతి నెలా రక్త మార్పిడి చేయాలి.

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
శనివారం 26, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 182 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్


# ఉగ్రదాడకి నిరసనగా
# కొవ్వొత్తుల ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న సిఎం తదితరులు

పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ ముక్తకంఠంతో నినదిస్తోంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పాక్ పై దౌత్యపరమైన దాడికి తెరలేపింది. దేశం మొత్తం పాక్ కు వ్యతిరేకంగా నిరసనలు వ్యక్తం చేస్తోంది. ముష్కరుల దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్నారు.



పేజీ 2లో



# పాక్ పౌరుల జాబితా పంపండి

పేజీ 2లో

- రాష్ట్రాల సిఎంలకు అమిత్ షా ఆదేశం
- అటారీ-వాఘా సరిహద్దుకు పాక్ పర్యాటకులు
- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా

ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాక్ జాతీయులను గుర్తించి వారిని వెనక్కి పంపించే ఏర్పాట్లు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా అన్ని రాష్ట్రాల్రను కోరారు. ఆయా రాష్ట్రాల్ర ముఖ్యమంత్రుల తో ఆయన శుక్రవారం మాట్లాడారు. తొలుత స్థానికంగా ఉంటున్న పాకిస్థానీయులను గుర్తించి ఆ సమాచారం కేంద్రానికి పంపించాలని కోరారు.

# జేబులు నింపుకునేందుకే కాళేశ్వరం



- వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు
- బిఆర్ఎస్ రైతులకు క్షమాపణలు చెప్పాలి
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

వార్త 2లో

రైతులకు బీఆర్ఎస్ క్షమాపణ చెప్పాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టుపై అధ్యయం చేస్తామన్నారు. వచ్చే కేబినెట్‌లో ఎన్‌డీఎస్‌ఏపై చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. ఎవడి అయ్య జాగీరు అని కట్టారని ప్రశ్నిస్తూ.. కాళేశ్వరం రైతుల కోసం కాదు జేబులు నింపుకునేందుకు కట్టారు అంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.




# సిద్ధిపేటకు తెలంగాణకు పేగుబంధం

- ఆనాడు కేసీఆర్ ఇక్కడి నుంచే కదిలారు
- యువత ర్యాలీని ప్రారంభించిన హరీష్ రావు

పేజీ 2లో

తెలంగాణ ఉద్యమానికి సిద్ధిపేటకు పేగు బంధం ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. నేడు విద్యార్థులు, యువత చేపట్టిన పాదయాత్ర రేపు బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడానికి విజయ యాత్రగా కాబోతున్నదని చెప్పారు. సిద్ధిపేట నియోజకవర్గం కేంద్రం రంగదాంపల్లి అమర వీరుల స్థూపం నుంచి వరంగల్ సభ వద్దకు వెయ్యి మంది విద్యార్థి, యువత చేపట్టిన పాదయాత్రను హరీశ్‌రావు జెండా ఊపి ప్రారంభించారు.



# దేశాన్ని చీల్చడమే ఉగ్రవాదుల లక్ష్యం

- ఉగ్రవాదం తుదముట్టించేందుకు సంఘటిత పోరాటం
- శ్రీనగర్‌లో మీడియాతో రాహుల్

పేజీ 2లో

# నోవాటెల్‌లో భారత్ సమ్మిట్ ప్రారంభం

## సమ్మిట్‌లో పాల్గొన్న మంత్రి పొంగులేటి

వార్త 2లో



# కస్తూరి రంగన్ సేవలు నిరుపమానం

## నివాళి అర్పించిన సిఎం రేవంత్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ప్రముఖ శాస్త్రవేత్త, ఇస్రో మాజీ చైర్మన్, పద్మ విభూషణ్ డాక్టర్ కృష్ణస్వామి కస్తూరిరంగన్ మృతి పట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలియజేశారు.



భారతీయ అంతరిక్ష పరిశోధనా రంగంలో కస్తూరి రంగన్ విశేష సేవలు అందించారని ఆయన గుర్తు చేసుకున్నారు. 1994 నుంచి 2003 వరకు ఇస్రో చైర్మన్‌గా, ముఖ్యంగా పిఎస్ఎల్వీ, జీఎస్ఎల్వీ ప్రయోగాల్లో ఆయన పోషించిన పాత్ర దేశం మరిచిపోదని సిఎం పేర్కొన్నారు.

# పోన్ ట్యాపింగ్ కేసులో వాదనలు

## మాజీ ఐజి ప్రభాకర్ రావుబెయిల్ పిటషన్‌పై విచారణ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో తీవ్ర చర్చనీయాంశమైన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐజీ ప్రభాకర్‌రావు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. ఆయన తరఫున ప్రముఖ న్యాయవాది సి.నిరంజన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ప్రభాకర్‌రావు ప్రస్తుతం అమెరికాలో ఉన్నారని, ముందస్తు బెయిల్ ఇస్తే వెంటనే హైదరాబాద్ వస్తారని కోర్టుకు వివరించారు. ఆయన 30 ఏళ్లకు పైగా వివిధ హోదాల్లో పని చేశారని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం ఆయన క్యాన్సర్‌తో బాధపడుతున్నారని వివరించారు. ఇదే కేసులో నిందితుడిగా ఉన్న శ్రవణ్‌రావు ముందస్తు బెయిల్ పొందారని, అందువల్ల ప్రభాకర్‌రావుకు కూడా ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# పార్టీ ప్రజలకు మరింత చేరువ కావాలి

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 24వ అఖిల భారత మహాసభ ఏప్రిల్ 6న మదురైలో ముగిసింది. బిజెపి-ఆర్.యస్.యస్ లను ఒంటరిపాటు చేసి ఓడించడమే లక్ష్యమని ఈ మహాసభ రాజకీయ తీర్మానం స్పష్టం చేసింది. గత పదకొండేళ్ళ మోడీ పాలనలో నయా ఫాసిస్టు లక్షణాలు సంతరించుకున్న మితవాద, మతతత్వ, నిరంకుశాధికారం సంఘటితపడిందని మహాసభ నిర్దిష్టంగా విశ్లేషించింది. హిందూత్వ శక్తుల, బడా బూర్జువాల చెలిమికి మోడీ ప్రభుత్వం ప్రాతినిధ్యం వహిస్తున్నదని నొక్కివక్కాణించింది. అందుకే బిజెపి-ఆర్.యస్.యస్, కార్పొరేట్-హిందూత్వ అపవిత్ర చెలిమికి వ్యతిరేకంగా పోరాడి ఓడించి తీరడమే ప్రధాన లక్ష్యంగా ప్రకటించింది.



మతతత్వ శక్తుల కార్యకలాపాలకు, దాని సిద్ధాంతానికి వ్యతిరేకంగా నికరంగా, నిరంతరాయంగా పోరాడడం ద్వారా మాత్రమే బిజెపిని, హిందూత్వ శక్తులను ఓడించడం సాధ్యపడుతుందని విస్పష్టంగా ప్రకటించింది. హిందూత్వ మతతత్వ ప్రమాదానికి వ్యతిరేకంగా దేశంలోని లౌకిక శక్తులు అన్నింటినీ విశాల ప్రాతిపదికన కూడగట్టడానికి కృషి చేస్తూనే, హిందూత్వ-నయా ఉదారవాద పరిపాలనకు వ్యతిరేకంగా చేసే పోరాటం విజయవంతం కావాలంటే సి.పి.ఐ(యం) స్వతంత్రంగా తన బలాన్ని పెంచుకోవాలని, వామపక్ష శక్తులు మరింత బలోపేతం కావాలని సి.పి.ఐ (యం) భావిస్తున్నది. గత కొంత కాలంగా పార్టీ, వామపక్ష శక్తుల బలం, ప్రభావశక్తి ప్రతిష్టంభనకు గురికావడం, ఆ పై తగ్గుముఖం పట్టడం ఆందోళనకరంగా మారింది. పార్టీకి ఒకప్పుడు కంచుకోటలుగా ఉన్న బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో తీవ్రమైన ఎదురుదెబ్బలు తగలడం, తత్పర్యవసానంగా ప్రజా పునాది బలహీనపడడం జరిగింది. బిజెపికి వ్యతిరేకంగా లౌకిక శక్తులను విశాల ప్రాతిపదికన కూడగట్టడంతో విజయవంతం అయినా 23వ మహాసభలో నిర్దేశించుకున్నట్లు సి.పి.ఐ.(యం), వామపక్ష శక్తులు బలం, రాజకీయ ప్రభావం పెంచుకోవాలన్న లక్ష్యాన్ని సాధించడంలో విఫలమయ్యామని రాజకీయ సమీక్షా నివేదికలో ఆత్మ విమర్శనా పూర్వకంగా పేర్కొన్నది. 23వ అఖిల భారత మహాసభ నిర్దేశించిన రాజకీయ-ఎత్తుగడల పంథా సరైనదే అని పునరుద్ఘాటిస్తూ ఆర్.యస్.యస్ దాని అనుబంధ హిందూత్వ సంస్థల ప్రభావాన్ని, కార్యకలాపాలను తిప్పికొట్టడానికి రాజకీయ, సైద్ధాంతిక, సాంస్కృతిక, సామాజిక, ఆర్థిక రంగాలలో పార్టీ నికరంగా పోరాటాలు నిర్వహించాలని 24వ మహాసభ పిలుపునిచ్చింది. బిజెపి-ఆర్.యస్.యస్ లను ఒకదాని నుండి మరొకదానిని ఒంటరిపాటు చెయ్యలేమని, కేవలం ఎన్నికల ద్వారా మాత్రమే వీటిని ఓడించడం సాధ్యపడదని సి.పి.ఐ(యం) భావిస్తున్నది. గత దశాబ్దకాలంలో హిందూత్వ శక్తులు సైద్ధాంతికంగా ప్రభావితం చెయ్యగల గణనీయమైన పునాదిని ఏర్పరుచుకోగలిగాయి. కాబట్టి ఈ శక్తులను ఓడించడానికి సమగ్రమైన ప్రణాళిక ఉండాలని పార్టీ భావిస్తున్నది. ఇందులో భాగంగా కార్మికవర్గంలో, కార్మికవర్గ నివాస ప్రాంతాల్లో, కార్మిక సంఘాల్లో, ప్రజా సంఘాల్లో ఇతరత్రా వేదికల్లో సామాజిక-సాంస్కృతిక కార్యకలాపాల ద్వారా మతతత్వ వ్యతిరేక కషిని పెంపొందించడం మీద పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నది. మత విశ్వాసానికి, మతాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగపరచడానికి మధ్య ఉన్న తేడాను విశ్వాసులకు అర్థం చేయించే కృషిని కూడా చేపడుతుంది. పండుగలు, ఇతర సామూహిక సమావేశాల్లో మతతత్వ శక్తులు జొరబడి రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చెయ్యడాన్ని నిలవరించడానికి కూడా ప్రయత్నిస్తుంది. పండుగలు / తదితర సందర్భాలలో మతాతీత, కులాతీత మేలు కలయికల కోసం కృషి చేస్తుంది. మనువాద ఛాందసవాద విలువలకు వ్యతిరేకంగా లౌకిక, శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడానికి ప్రజా సైన్సు ఉద్యమాలలోను సామాజిక సేవా కార్యక్రమాలలోను పాల్గొంటుంది. బెటంగాల్, త్రిపుర లలో పార్టీని, వామపక్ష శక్తులను పునర్నిర్మించి బలోపేతం చేసుకోవడం అత్యున్నత కర్తవ్యంగా మదురై మహాసభ నిర్దేశించుకున్నది. పశ్చిమ బెంగాల్‌లో గ్రామీణ, పట్టణ ప్రాంత పేద ప్రజానీకం మీద ప్రత్యేకంగా దృష్టి పెట్టి వారిని సంఘటితపరచి నిర్మాణంలో ఇముడ్చు కోవాలి. త్రిపురలో క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేసుకోవాలని, గిరిజనుల ప్రత్యేక సమస్యల మీద దృష్టి పెడుతూనే కష్ట జీవులందరినీ ఐక్యం చేసేందుకు తగిన కార్యాచరణ చేపట్టాలని మహాసభ నిర్దేశించింది. బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో ప్రజావిశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి శాయశక్తులా కృషి చేస్తూనే మిగిలిన రాష్ట్రాల్లో పార్టీ ప్రభావాన్ని త్వరితంగా విస్తరింపచేయడానికి కృషి చేపడుతుంది. ఈ కర్తవ్య నిర్వహణలో భాగంగా పార్టీ పునాది వర్గాల్లో కృషిని పెంపొందించడానికి ప్రాధాన్యత ఇవ్వాలని మహాసభ నొక్కిఒక్కాణించింది. గ్రామీణ ప్రాంత సంపన్న వర్గాల కూటమి దోపిడీకి వ్యతిరేకంగా గ్రామీణ పేదలను ఉద్యమింపచేయడంలో ఎదుర్కొంటున్న బలహీనతలను అధిగమించాలని పార్టీ మహాసభ పిలుపునిచ్చింది. పార్టీ స్వతంత్ర, రాజకీయ కార్యాచరణకు, ప్రజా సమీకరణకు ప్రాధాన్యతనివ్వాలని మదురై మహాసభ స్పష్టం చేసింది. ఎన్నికల అవగాహన, పొత్తుల కారణంగా పార్టీ స్వతంత్ర ఉనికిని గానీ, కార్యాచరణను గానీ పెంపొందించడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ మసకబార కూడదని మహాసభ స్పష్టీకరించింది. కులం, జెండర్ తదితర సామాజిక సమస్యలపై సంప్రదాయంగా ఆయా ప్రజా సంఘాలు చేస్తున్న కృషి మీదనే ఆధారపడకుండా పార్టీ నేరుగా ఈ ప్రజా సమస్యల్లో జోక్యం చేసుకుని పోరాటాలు పెంపొందించాలని, ఆయా పోరాటాలను దోపిడికి వ్యతిరేకంగా జరిగే పోరాటాలతో అనుసంధానించాలని గత కొంత కాలంగా సూచిస్తూ ఉన్నది. సమాజంలో సామాజిక అణిచివేతకు, దోపిడికి గురవుతున్న బడుగు, బలహీన వర్గాల వారు తమ హక్కుల కోసం పోరాడుతూ తమ అస్తిత్వాన్ని చాటుకుంటున్నారు. ఇలాంటి పోరాటాలకు సంఘీభావం ప్రకటించడంతో సరిపెట్టుకోకుండా పార్టీ ప్రత్యక్షంగా వీటిలో చురుగ్గా పాల్గొనాలని మహాసభ నిర్దేశించింది. సమాజంలో తీవ్రమైన అణిచివేతకు గురవుతున్న అణగారిన వర్గాలు, దళితుల ఆకాంక్షలను, వారి ప్రజాస్వామిక చైతన్యాన్ని కొన్ని దశాబ్దాల క్రితమే పార్టీ కార్యక్రమం గుర్తించింది. వికలాంగులు గౌరవప్రదమైన జీవితాలు గడిపేందుకు తగిన హక్కుల సాధన కోసం పార్టీ కృషి చేస్తుందని వాగ్దానం చేసింది. గిరిజన ప్రజానీకం సమస్యల మీద కూడా మహాసభ చర్చించింది. యల్.జి.బి.టి.క్యూ సహా సమాజంలో అణగారిన, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలని మదురై మహాసభ తీర్మానించింది. పార్టీ బలోపేతం కావాలన్నా, భవిష్యత్తులో మరింతగా విస్తరించాలన్నా యువ తరాన్ని పార్టీ ప్రభావంలోకి మరింతగా తీసుకురాగలగాలి. పార్టీ వైపునకు యువతరాన్ని ఆకర్షించాలంటే బూర్జువా పార్టీలకు భిన్నంగా, వారిని ఆకట్టుకునేలా ఆకర్షణీయమైన నినాదాన్ని, కార్యాచరణను రూపొందించాలని పార్టీ గుర్తించింది. ప్రత్యామ్నాయం కోసం అన్వేషిస్తున్న యువతరం ఆకాంక్షలను అందుకోవాలి. ఇందులో భాగంగా పార్టీ ఎదుర్కొంటున్న బలహీనత ఏమిటో రాజకీయ సమీక్షా నివేదిక స్పష్టం చేసింది. మన రాజకీయ, సైద్ధాంతిక ప్రచారంలో సోషలిజం సాధనే లక్ష్యంగా పెద్దఎత్తున ప్రచారం కాకపోవడం ఒక బలహీనత. మనం ప్రచారం చేసే వామపక్ష ప్రజాతంత్ర ప్రత్యామ్నాయాన్ని సోషలిజంతో అనుసంధానించాలి.

## కొవొత్తులతో వాసవీ క్లబ్ ...భారీ ర్యాలి





**మిర్యాలగూడ ఏప్రిల్ 25 అక్షిత ప్రతినిధి :**

వాసవి క్లబ్ ప్రవాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 104ఎ రీజియన్-2 ఐపిసి మిట్టపల్లి విజయభాస్కరరావు, డిస్టిక్ ఇంచార్జ్ సామా శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుళ్ళ రామకృష్ణ పిలుపు మేరకు మిర్యాలగూడ పట్టణంలో జమ్మూ కాశ్మీరులో పర్యటకులపై ఏప్రిల్ 22న ఉగ్రవాద ముష్కరులు జరిపిన దాడిలో మృత్యువాత పడిన పర్యాటకుల ఆత్మకు శాంతి కలగాలని కొవొత్తులతో భారీ ర్యాలి నిర్వహించి అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. కార్యక్రమంలొ ఐపీసీ ఉప్పల విద్యాసాగర్, డిస్ట్రిక్ట్ ఇన్చార్జి సామా శ్రీనివాస్, ఆర్సి వెచ్చ సతీష్, ఆర్ఎస్ లకుమారపు రమేష్, జడ్సి గట్టు వెంకటేశ్వర్లు, డైమండ్ క్లబ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ పాంపాటి రామలింగయ్య, వైస్ ప్రెసిడెంట్ గట్టు వెంకటేశ్వర్లు, ట్రెజరర్ కొండూరు పరమేశ్వర్, జస్టిస్ అడ్వకేట్ ప్రెసిడెంట్ సోమ దిలీప్, కపుల్స్ క్లబ్ ప్రెసిడెంట్ సోమ వెంకటేశ్వర్లు, యూత్ వాసవాంబ ప్రెసిడెంట్ సామా హర్షిణి, బాహుబలి ప్రెసిడెంట్ సరాబ్ జగదీష్, ట్రెజరర్ ఆంజనేయులు, ఓరుగంటి వెంకటేశ్వర్లు, వికెఎస్పీ ప్రెసిడెంట్ రమేష్, సెక్రెటరీ ప్రవీణ్ ట్రెజరర్ శివ, విడియాల రమేష్, ఊట్కూరు శ్రీనివాస్ వనితకు వందనం, వనిత యూత్ వాసవాంబ సభ్యులు కపుల్స్ క్లబ్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు, సీనియర్ సిటిజన్స్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పహల్గాంలో ఉగ్రవాదుల దాడికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

చేర్యాల, అక్షిత ప్రతినిధి: పహల్గాం లో ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం చేర్యాల పట్టణంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గాంధీ చౌరస్తా నుండి నేతాజీ విగ్రహం వరకు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, డిసిసి ప్రధాన కార్యదర్శి పూర్మ ఆగంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంజే మల్లేశం, మాజీ జెడ్పీటీసీలు కొమ్ము నర్సింగరావు, దాసరి కళావతి,ఆడెపు చంద్రయ్య, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, అల్లం శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు చెవిటి లింగం,ఆడెపు నరేందర్ ముస్త్యాల యాదగిరి, తుమ్మలపల్లి సంజీవులు, పచ్చిమడ్ల సతీష్ పట్టణ మహిళా అధ్యక్షురాలు వంగ జయ, అంబాల నాగేశ్వర్,వెలుగుల దుర్గయ్య,పోతుగంటి ప్రసాద్, మామిడాల నాగరాజు, అంబాల రాము,నీలం సన్నీ ఎండీ ఖాజా,జహీరుద్దీన్, పచ్చిమడ్ల వెంకటయ్య,చింతల మల్లేశం,నాగుల వెంకటేశం, అందె నాని,మతీన్, వినీత్, శ్రీనివాస్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మంలో కదం తొక్కిన ఖమ్మం జిల్లా ఉద్యోగులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన బైక్ ర్యాలీలో ఖమ్మం జిల్లా ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పెండింగ్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలి పిఆర్సి వెంటనే అమలు చేయాలి ఉద్యోగుల ఐక్యత వర్ధిల్లాలి ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని నినాదాలు చేస్తూ ఐడీఓసి నుండి టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ తర్వాత టిఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ సదస్సులో జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇయర్ మొదట్లోనే నెంబర్ స్టేట్మెంట్ పంపే ముందు ఉద్యోగులకు సంబంధించిన బకాయిలను మినహాయించి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాలని ఉద్యోగుల సంక్షేమం బాగుంటేనే ఉద్యోగులు ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో చురుగ్గా పాల్గొంటారని మారం జగదీశ్వర్ అన్నారు. జేఏసీ కార్యాచరణ అంచలంచెలుగా ప్రకటించడంలోనే ప్రభుత్వానికి ఆర్థిక వెసులుబాటు కల్పించాలని ఉద్దేశం ఉన్నదని అన్నారు. 30 రోజులు నిరంతరాయంగా పనిచేస్తున్న ఉద్యోగులు తమకు రావలసిన న్యాయబద్ధంగా రావలసిన జీతాన్నే అడుగుతున్నామని ఉద్యోగులు తమ సొంత డబ్బులు దాచుకున్న జిపిఎఫ్ లోన్ పెట్టుకుంటే రెండు సంవత్సరాల అయినా రావడంలేదని దీంతో ఉద్యోగ వర్గం తీవ్ర మనోవేదనకు గురవుతుందని జగదీశ్వర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లడిన ఉద్యోగులకి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశాక 5 డి ఏ లు పెండింగ్ ఉన్నయి. ఉమ్మడి రాష్ట్రము లో 2 డి ఏ లకి మించి ఎప్పుడు పెండింగ్ లో లేవు ఉద్యోగుల లో 95% పేదరికములోనే ఉన్నారని జీతం మీదనే వాళ్ళు బ్రతుకుతున్నారని వాళ్ల సంక్షేమం కూడా ప్రభుత్వం పట్టించుకోవాలని మారం జగదీశ్వర్ కోరారు. ప్రభుత్వం వచ్చి 16 నెలలైనా ఇప్పటికీ మంత్రుల పేషీల్లో ఉద్యోగ సంఘ నాయకులని గుర్తించడం లేదని దీనిని బట్టి ఉద్యోగ సంఘాల పై ప్రభుత్వానికి ఎంత చిన్నచూపు ఉందో






అర్థమవుతుందని మారం జగదీశ్వర్ అన్నారు. ప్రభుత్వం వెంటనే ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ డియర్‌నెస్ అలవెన్స్ చెల్లింపు బకాయిలతో సహా 5 డీఏ ల చెల్లింపు విషయంలో ప్రభుత్వం వెంటనే నిర్ణయం తీసుకోవాలని కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు, ఉద్యోగ భద్రతపై స్పష్టమైన విధానం రూపొందించాలని, వివిధ శాఖల్లో చెల్లింపు బాకీలున్న పెండింగ్ బిల్లులను తక్షణమే క్లియర్ చేయాలని,ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం త్వరగా టీజీఈ జేఏసీ తో సమావేశము ఏర్పాటు చేసి సమస్యలపై చర్చించి ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. నెలకి 650 కోట్లు బకాయిలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటకీ ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఏప్రిల్ మాసం నుండి సప్లిమెంటరీ బిల్స్ ఉండవు అన్నారు. అది అమలు కావడం లేదు. హెల్త్ కార్డులు మీద ఎన్ని సార్లు ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన కూడా ఎటువంటి చర్యలు తీసుకోలేదు, పైగా రీయింబర్స్మెంట్ ఇచ్చారు. ఈరోజు ఖమ్మం జిల్లాలో జరిగిన ఉద్యోగ ర్యాలీ ఉద్యోగ సదస్సుకు హాజరైన ఉద్యోగుల స్పందన చూస్తే ఉద్యోగుల్లో ఎంత అసంతృప్తి ఉందో ప్రభుత్వం గమనించాలని క్రింద స్థాయి ఉద్యోగుల నుండి జేఏసీ నాయకత్వంపై విపరీతమైన ఒత్తిడి ఉందని ఏలూరి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ కో చైర్మన్ మన్నెబోయిన తిరుపతి చావా రవి శ్యామ్ శోభన్ నాయక్ నయీం పాషాఖమ్మం జిల్లా టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావుకన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్, టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి విజయ్,జిల్లా అధ్యక్షులు ఏ.వి నాగేశ్వరరావు హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామిటిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలంగాణ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్యఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య గోపి చంద్‌పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్ ఎస్.టి.ఎఫ్ జి యాదగిరి ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు తెలంగాణ డిగ్రీ కాలేజీ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సూరంపల్లి రాంబాబు టీజీజెఎల్ఏ సెక్రటరీ ఎం తిరుపతిరావు జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.






www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## ఆట



# అరుదైన ఘనత ముంగిట ధోనీ..

**అక్షిత ప్రతినిధి :**

భారత మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనత ముందు నిలిచాడు. ఐపీఎల్లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్, సన్ రైజర్స్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరుగుతుంది. ఈ మ్యాచ్ లో సీఎస్కే కెప్టెన్ గా వ్యవహరించబోతున్న ధోనీ.. టీ20 కెరీర్ లో అరుదైన మైలురాయిని చేరుకోనున్నాడు. భారత్ తరపున 400 టీ20 మ్యాచ్ లు ఆడిన నాలుగో క్రికెటర్ గా ధోనీ నిలవనున్నాడు. అందరికంటే అధికంగా, రోహిత్ శర్మ (456), దినేశ్ కార్తీక్ (407), విరాట్ కోహ్లీ (407) మాత్రమే ఇప్పటికి ఈ ఘనత సాధించారు. ఓవరాల్ గా 24వ ప్లేయర్ గా ఈ మైలురాయిని ధోనీ చేరుకోబోతున్నాడు. తన కెరీర్ లో టీమిండియా, సీఎస్కే, రైజింగ్ పుణే సూపర్ జెయింట్స్, దేశవాళీ జార?ండ్ తరపున వివిధ టీ20 మ్యాచ్ లు ఆడాడు. ఇప్పటివరకు 399 మ్యాచ్ లు ఆడిన ధోనీ 38కిపైగా సగటుతో 7,566 పరుగులు చేశాడు. ఇందులో 28 అర్ధ సెంచరీలు ఉండగా, అత్యధిక స్కోరు 84 నాటౌట్ కావడం విశేషం. అలాగే వికెట్ కీపర్ గా 318 డిస్మిసల్స్ లో పాలు పంచుకోవడం విశేషం. టీమిండియా తరపున ధోనీ దిగ్గజ కెప్టెన్ గా గుర్తింపు పొందాడు. జట్టుకు మూడు ఐసీసీ టైటిల్స్ అందించాడు. 2007 టీ20 ప్రపంచకప్, 2011 వన్డే ప్రపంచకప్, 2013 చాంపియన్స్ ట్రోఫీ లను అందించి, ఈ ఘనత సాధించిన తొలి భారత కెప్టెన్ గా నిలిచాడు. ఇక టీ20 ఫార్మాట్లో 5 ఐపీఎల్ టైటిల్స్, రెండు చాంపియన్స్ లీగ్ టైటిళ్లను సాధించాడు. 2008 నుంచి 2023 వరకు సుదీర్ఘంగా సీఎస్కే ను నడిపించిన ధోనీ.. మళ్లీ ఈ సీజన్ లో తప్పనిసరి పరిస్థితుల్లో కెప్టెన్ గా బాధ్యతలు స్వీకరించాడు. దీంతో 43 ఏళ్ల వయసులో కెప్టెన్ గా వ్యవహరించిన ప్లేయర్ గా ఐపీఎల్ రికార్డు నమోదు చేశాడు. ఇక ప్రపంచవ్యాప్తంగా అత్యధిక టీ20లు ఆడిన ప్లేయర్ గా వెస్టిండీస్ గ్రేట్ కీరన్ పొలార్డ్ (695) పేరిట ప్రపంచ రికార్డు ఉంది. అతను ప్రస్తుతం ముంబై ఇండియన్స్ జట్టు మెంటార్ గా సేవలందిస్తున్నాడు. ఆ తర్వాత స్థానంలో విండీస్ కే చెందిన డ్వేన్ బ్రావో (582), పాకిస్థాన్ ప్లేయర్ షోయబ్ మాలిక్ 9557) పేరు ఉంది.

# ఆర్సీబీకి సొంతగడ్డపై ఫస్ట్ విక్టరీ

**అక్షిత ప్రతినిధి :**



రాజస్థాన్ కు మరోసారి నిరాశ ఎదురైంది. వరుసగా మూడో మ్యాచ్ లోనూ చేతిలోకి వచ్చిన మ్యాచ్ ను, ఒత్తిడికి తట్టుకోలేక ప్రత్యర్థికి అప్పగించింది. దీంతో టోర్నీలో ఏడో పరాజయంతో దాదాపు గా ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించినట్లే. గురువారం రాయల్ చాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్ లో 11 పరుగులతో ఓడిపోయింది. దీంతో సొంతగడ్డ చిన్నస్వామి స్టేడియంలో ఈ సీజన్ లో ఆర్సీబీ తొలి విజయాన్ని నమోదు చేసింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (42 బంతుల్లో 70, 8 ఫోర్లు, 2 సిక్సర్లు) స్టన్నింగ్ ఫిఫ్టీతో సత్తా చాటాడు. సందీప్ శర్మకు రెండు వికెట్లు దక్కాయి. అనంతరం ఛేదనలో రాయల్స్ ఓవర్లన్నీ ఆడి 9 వికెట్లకు 194 పరుగులు చేసింది. విధ్వంసక ఓపెనర్ యశస్వి జైస్వాల్ సూపర్భ్ హిట్టింగ్ (19 బంతుల్లో 49, 7 ఫోర్లు, 3 సిక్సర్లు) తో దడదడలాడించాడు. జోష్ హేజిల్ వుడ్ కు నాలుగు వికెట్లు దక్కాయి. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన ఆర్సీబీకి మాజీ కెప్టెన్ కోహ్లీ చక్కని ఆరంభాన్ని అందించాడు. ముఖ్యంగా మరో ఓపెనర్ ఫిల్ సాల్ట్ (26) తో కలిసి శుభారంభాన్ని అందించాడు. ఓ వైపు సాల్ట్ ఆచితూచి ఆడగా, కోహ్లీ మాత్రం సూపర్ టచ్ లో కనిపించి, బౌండరీలు బాదాడు. దీంతో తొలి వికెట్ కు 40 బంతుల్లోనే 61 పరుగుల తుఫాన్ స్టార్ట్ వచ్చింది. ఆ తర్వాత దేవదత్ పడిక్కల్ (27 బంతుల్లో 50, 4 ఫోర్లు, 3 సిక్సర్లు) తో కలిసి కోహ్లీ జట్టును ముందుకు నడిపించాడు. వీరిద్దరూ గేర్లు మార్చడంతో స్కోరు బోర్డు వేగంగా పరుగులెత్తింది. పర్యాటక బౌలర్లను సమర్థంగా ఎదుర్కొని దూకుడుగా ఆడి, రెండో వికెట్ కు కీలకమైన 95 పరుగులు జోడించారు. ఈ క్రమంలో 32 బంతుల్లో కోహ్లీ ఫిఫ్టీ చేసుకోగా, 26 బంతుల్లోనే పడిక్కల్ అర్థ సెంచరీ చేసి పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత వేగంగా ఆడే క్రమంలో కోహ్లీ ఔట్ కాగా, తర్వాతి ఓవర్లో పడిక్కల్ పెవిలియన్ కు చేరాడు. ఈ దశలో ముందుగా బ్యాటింగ్ కు దిగిన టిమ్ డేవిడ్ (23), జితేశ్ శర్మ (20 నాటౌట్) ధనాధన్ ఆటతీరుతో సత్తా చాటడంతో ఆర్సీబీ 200ం పరుగుల మార్కును దాటింది. అనుకున్నదానికంటే ఓ 25 పరుగుల వరకు అదనంగా ఇచ్చిన రాయల్స్.. బ్యాటింగ్ లో మాత్రం దూకుడే మంత్రంగా బరిలోకి దిగింది. వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు బౌండరీలు బాదడమే టార్గెట్ గా పెట్టుకున్నారు. ఆరంభంలో వైభవ్ సూర్యవంశీ (16)తో కలిసి జైస్వాల్ వేగంగా ఆడే ప్రయత్నం చేశాడు. వీరిద్దరూ బౌండరీలు బాదడంతో తొలి వికెట్ కు 52 పరుగుల భాగస్వామ్యం నమోదైంది. ఈ దశలో స్లో బాల్ తో వైభవ్ ను భువనేశ్వర్ కుమార్ బోల్తా కొట్టించాడు. మరో ఎండ్ లో ఏమాత్రం తగ్గని జైస్వాల్ పది బౌండరీలతో దూకుడుగా ఆడాడు. అయితే ఫిఫ్టీకి ఒక్క పరుగు దూరంలో తను ఔటయ్యాడు. ఈ తర్వాత నితీశ్ రాణా (28), కెప్టెన్ రియాన్




పరాగ్ (22) తమకు దక్కిన శుభారంభాలను సద్వినియోగం చేసుకోలేదు. ఓ ఎండ్ లో ధ్రువ్ జురెల్ (47) రెచ్చిపోయినా, షిమ్రాన్ హిట్ మెయర్ (11) మరోసారి విఫలమయ్యాడు. షరామాములుగానే చివరి ఓవర్లో చోక్ చేసిన రాయల్స్.. టోర్నీలో ఏడో పరజాయాన్ని మూటగట్టుకుంది. దీంతో 6వ విజయం సాధించిన ఆర్సీబీ.. పట్టికలో టాప్-3కి చేరుకుంది.

# పాక్‌కు పహల్గాం సెగ.. భారత్‌తో వాణిజ్యానికి బ్రేక్

**ఉగ్రదాడి నేపథ్యంలో**

**వాఘా-అట్టారి మార్గం బంద్**

**సింధూ జలాల ఒప్పందం నిలిపివేతతో పెను ప్రభావం**

**ఇప్పటికే అప్పుల కుప్పగా దాయాది దేశం**

**పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ ఆర్థిక పరిస్థితి పెనం మీదనుంచి పొయ్యిలోపడ్డ చందంగా తయారైంది.**

**ఇప్పటికే దేశాన్ని అక్కడ ఇక్కడ తెచ్చిన అప్పులతో నెట్టుకొస్తున్న పాక్ సర్కారుకు.. భారత్ నిర్ణయాలు శరాఘాతంలా మారాయి మరి.సింధూ జలాల ఒప్పందం నిలిపివేత, వాఘా-అట్టారి మార్గం మూసివేత దాయాది దేశం సాగు-త్రాగునీటి అవసరాలను, వాణిజ్య సంబంధాలను గట్టిగానే దెబ్బతీస్తున్నాయి.**

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :


'కుక్క తోక వంకర' అన్నట్టు పాక్ వక్రబుద్ధి మరోసారి బయటపడింది. 26 మంది అమాయకుల ప్రాణాలను బలిగొన్న ముష్కరులు పొరుగు దేశం ప్రేరేపితులేనన్న వాస్తవాలు ఇప్పుడిప్పుడే ప్రపంచానికి తెలిసొస్తున్నాయి. నిజానికి పహల్గాం ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉన్నట్టు ముందు నుంచే అనుమానిస్తున్న భారత్.. అందుకు స్పష్టమైన ఆధారాలున్నాయని కూడా అంటున్నది. ఈ క్రమంలోనే దాయాది దేశాన్ని ఆర్థికంగా దెబ్బకొట్టే చర్యలకు కేంద్ర ప్రభుత్వం దిగుతున్నది. ఇందులో భాగంగానే దశాబ్దాల చరిత్ర ఉన్న సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడమేగాక, ఎంతో కీలకమైన వాఘా-అట్టారి మార్గాన్ని కూడా మూసేసింది. ఈ రెండు నిర్ణయాలు పాక్ ఎకానమీని రిస్క్‌లో పడేస్తున్నాయిప్పుడు.

## ఇదీ సంగతి..

వాఘా-అట్టారి సరిహద్దు చెక్‌పోస్ట్ కేవలం మనుషుల రాకపోకలకేగాక.. భారత్-పాక్ మధ్య ఉన్న ఏకైక వ్యాపార, వాణిజ్య మార్గం. ఇప్పుడిది మూసుకుపోవడంతో ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యానికి బ్రేకులు పడ్డట్టైంది. వాఘా-అట్టారి రోడ్డు మార్గం గుండానే ఆయా వస్తూత్పత్తులు దేశాలు మారుతున్నాయి. ఇక ఇరు దేశాల ద్వైపాక్షిక వాణిజ్యంలో భారత్‌దే పైచేయి. పాకిస్థాన్ నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తుల విలువ కంటే భారత్ నుంచి పాక్‌కు ఎగుమతి అవుతున్నవాటి విలువే ఎక్కువ. అయితే పాక్ కవ్వింపు చర్యల నడుమ 2019 నుంచే ఈ వాణిజ్యం తగ్గుముఖం పట్టింది. పుల్వామా ఉగ్రదాడితో పాక్ నుంచి వచ్చే దిగుమతులపై 200 శాతం సుంకాలు పడుతున్నాయి. ప్రస్తుత ఉద్రిక్తతల వల్ల పూర్తిగా ఆగిపోయినైట్టైంది. 2023-24లో ఈ మార్గం ద్వారా జరిగిన వాణిజ్యం విలువ రూ.3,886.53 కోట్లుగా ఉన్నది. మొత్తం వాణిజ్యం విలువ 1.3 బిలియన్ డాలర్లు. ఈ మార్గంలో 2018-19లో వాణిజ్యం రూ.4,370.78 కోట్లుగా ఉండటం గమనార్హం. మరోవైపు 1960లనాటి సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేశారు. గతంలో ఎన్నిసార్లు పాక్ దుశ్చర్యలకు పాల్పడినా.. కేంద్రం ఈ నిర్ణయం తీసుకోలేదు. కానీ ఈసారి ఆ నిర్ణయం తీసుకోవడం.. పెహల్గాం దాడిని కేంద్రం ఎంత తీవ్రంగా పరిగణిస్తున్నదోననడానికి నిదర్శనమని విశ్లేషకులు చెప్తున్నారు. ఇక ఒప్పంద నిలుపుదల పాక్ వ్యవసాయ రంగాన్ని అత్యంతగా ప్రభావితం చేయనున్నది. తూర్పు నదులు సట్లేజ్, బీస్, రవీ భారత్‌కు, పశ్చిమ నదులు ఇండస్, జీలం, చినాబ్ పాకిస్థాన్‌కు దక్కాయి. అయితే ఎగువన ఉన్న భారత్ నుంచే ఇవన్నీ పాక్‌లోకి వెళ్తుండటంతో ఒప్పందం నిలిపివేత.. ఆయా నదులపై భారత్‌కున్న స్వేచ్ఛను ఒక్కసారిగా పెంచేసింది. ఫలితంగా ఆ జలాలను భారత్ తమ అవసరాలకు వాడుకుంటే పాక్ ఎండినట్టేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కుప్పకూలిన పాక్ సూచీలు

పాకిస్థాన్ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ స్టాక్ మార్కెట్లు నష్టపోయాయి. కేఎస్ఈ-100 సూచీ 2,206.33 పాయింట్లు కోల్పోయి 1,15,019.81 పాయింట్ల వద్ద ముగిసింది.పాకిస్థాన్‌తో భారత్ వాణిజ్యం 2024-25 ఏప్రిల్-జనవరిలో 500 మిలియన్ డాలర్లుగా కూడా లేదు. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే వ్యవధిలో 800 బిలియన్ డాలర్లకుపైగానే ఉన్నది. ప్రస్తుత ఉద్రిక్తతల నడుమ వాఘా-అట్టారి చెక్‌పోస్ట్ మూసివేతతో ఈ వాణిజ్యం పూర్తిగా నిలిచిపోయింది. గడిచిన 10 నెలల్లో భారత్ నుంచి పాకిస్థాన్‌కు జరిగిన ఎగుమతుల్లో దాదాపు 60 శాతం ఆర్గానిక్ రసాయనాలు, ఔషధ ఉత్పత్తులే.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# సూచీల వరుస ర్యాలీకి బ్రేక్

**ముంబై, అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్ల వరుస ర్యాలీకి బ్రేక్‌పడింది. మదుపరులు ప్రాఫిట్ బుకింగ్‌కు మొగ్గుచూపడంతోపాటు కార్పొరేట్ల నిరుత్సాహక ఆర్థిక ఫలితాలు సూచీలను నష్టాల్లోకి నెట్టింది. బ్లూచిప్ సంస్థల షేర్లు కుప్పకూలడం, ఆసియా-యూరప్ ఈక్విటీలు ఒడిదుడుకులకు లోనుకావడం మదుపరులను అమ్మకాలవైపు నడిపించాయి.



ఫలితంగా ఏడు రోజులుగా భారీగా పుంజుకున్న సూచీలు నష్టాల్లోకి జారుకున్నాయి. ఇంట్రాడేలో 400 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 315.06 పాయింట్లు కోల్పోయి 79,801.43 వద్ద ముగిసింది. మరోసూచీ ఎన్ఎస్ఈ నిఫ్టీ సైతం 82.25 పాయింట్లు కోల్పోయి 24,246.70 వద్ద స్థిరపడింది. గడిచిన ఏడు రోజుల్లో సెన్సెక్స్ 6,269.34 పాయింట్లు లేదా 8.48 శాతం, నిఫ్టీ 1,929.8 పాయింట్లు లేదా 8.61 శాతం చొప్పున పెరిగిన విషయం తెలిసిందే. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు మార్కెట్ల ర్యాలీకి బ్రేక్‌లు వేశాయని జియోజిట్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు.

# ధాన్యం కొనుగోలు ఆలస్యం కావద్దు...!

తేమ శాతం రాగానే ప్రక్రియ మొదలవ్వాలి...!!

ఒపీఎంఎస్ లో వెనువెంటనే వివరాలు నమోదవ్వాలి...!!!

రిజిస్టర్ ల నిర్వహణ సరిగ్గా ఉండాలి...!!!!

నిర్లక్ష్యంగా వ్యవహారిస్తే సహించేది లేదు...!!!!

ధాన్యం కొనుగోలు పైన సమీక్ష నిర్వహించిన కలెక్టర్...!!!!

జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులకు పలు ఆదేశాలు



జారీ...!!!!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోలు ప్రక్రియ పైన అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆర్డీఓ లు ,పి డి.డి ఆర్డీ ఓ,డి ఎమ్ సివిల్ సప్లై, డి సి ఎస్ ఓ,డి సి ఓ, తహసీల్దార్లు , వ్యవసాయ, మార్కెటింగ్, డి పి ఎమ్, ఏ పి ఏం తదితర శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో శుక్రవారం జూమ్ మీటింగ్ ద్వారా సమీక్షించారు. జిల్లా లో ఏర్పాటు చేసిన ప్రతీ కేంద్రాన్ని సమీక్షిస్తు.... ఏ కేంద్రానికి ఎంత ధాన్యం వచ్చింది... ఇప్పటివరకు తేమ శాతం వచ్చి కొనుగోలు అయిన ధాన్యం వివరాలను... నమోదు చేసిన ఒపీఎంఎస్ వివరాలను సంబంధిత అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేసి... ఒపీఎంఎస్ లో వివరాలను నమోదు చేసి... ట్యాగ్ చేసిన మిల్లుకు తరలించాలన్నారు. తేమ శాతం వచ్చిన కూడా... ధాన్యం కొనుగోలు చేయకపోయినా.... కొనుగోలు అయిన ధాన్యం వివరాలను ఒపీఎంఎస్ లో నమోదు చేయకపోయినా... చర్యలు తప్పవన్నారు. అలాగే కొనుగోలు ప్రక్రియకు సంబందించిన ప్రతీ రిజిస్టర్ లను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేస్తూ ఉండాలని... ప్రతీ రోజు అన్ని కేంద్రాలలో రిజిస్టర్ లను పక్కాగా నిర్వహించాలన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా... కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలన్నారు. రైతులు ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యం... అకాల వర్షాల నేపథ్యంలో తడవకుండా తగు జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. తేమ శాతం వచ్చినా... కొనుగోలు జరగకపోతే సంబంధిత కేంద్ర నిర్వాహకుల పై తప్పకుండ చర్యలు తీసుకుంటామన్నారు. గత సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగిందని... ఈసారి కూడా ఎలాంటి ఇబ్బందులు తలేత్తకుండా ధాన్యం కొనుగోలు సాఫీగా జరగాలని కలెక్టర్ తెలిపారు.

## మలేరియా నియంత్రణ మనందరి బాధ్యత

కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది భాగస్వామ్యముతో వరంగల్ పోచమ్మ మైదాన్ కూడలి నుంచి కెమిస్ట్రీ భవన్ వరకు ప్లకార్డ్స్ చేత పట్టుకుని అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని వరంగల్ కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, డీ , ఎం,హెచ్,ఓ డా,సాంభశివరావు లు జెండా ఊపి ప్రారంభించారు. తరువాత పోచమ్మ మైదాన్ కెమిస్ట్రీ భవన్లో జరిగిన అవగాహన సదస్సులో కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి మాట్లాడుతూ ప్రపంచ మలేరియా నివారణ దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం నినాదం "మరింత పట్టుదలతో సమిష్టి కృషి ద్వారా సమాజ భాగస్వామ్యంతో 2030 సంవత్సరం వరకు మలేరియా రహిత సమాజాన్ని సాధించే దిశగా" చర్యలు చేపట్టాలని తెలిపారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో ఉంచుకొని గత అనుభవాల దృష్ట్యా వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని, ఇంటింటి జ్వర సర్వేలు చేపట్టి వ్యాధి పీడితుల నుండి రక్త నమూనాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో, డాక్టర్ ఆచార్య , ప్రకాష్, విజయ్ కుమార్, అర్చన, వైద్యాధికారులు భరత్, యశస్విని, అసిస్టెంట్ డైరెక్టర్ నాగయ్య, డిఎంఓ రజిని, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఇంచార్జ్ అసిస్టెంట్ మలేరియా, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 27న ఒయాసిస్ పాఠశాలలో రూబీ జూబ్లీ వేడుకలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**



ఎంతో ఘన చరిత్ర కలిగిన వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్‌లో గల ఒయాసిస్ పాఠశాలలో వేలాది మంది విద్యార్థులను ఉన్నతులుగా ఉత్తములుగా తీర్చిదిద్దుతూ 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 27 ఆదివారం రోజున ఒయాసిస్ పాఠశాలలో రూబీ జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఒయాసిస్ విద్యా సంస్థల చైర్మన్ డా.జె.యస్. పరంజ్యోతి తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఐపీయస్ వివి లక్ష్మీనారాయణ, సినీ గేయ రచయిత కె.చంద్రబోస్,కలెక్టర్ డా.సత్యశారద వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్,లు అతిథులుగా వివిధ దేశాల నుండి పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, వారి కుటుంబాలు, ఇతర రాష్ట్రాల నుంచి విద్యావేత్తలు పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు.

## అన్యాక్రాంతమైన భూమిని తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి అప్పగించాలి...

ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురి అవుతున్న పట్టించుకోని అధికారులు ప్రజాప్రతినిధులు

కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 28న దీక్ష చేయనున్న సామాజిక కార్యకర్త లు పొడుగు

హుస్సేన్ కుదరవెల్లి బసవయ్య ....



**కోదాడ అక్షిత ప్రతినిధి**

ఈనెల 28న జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మండుటెండలో నిరసన దీక్ష చేయనున్నట్లు సామాజిక కార్యకర్త పొడుగు హుస్సేన్ తెలిపారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని కొల్లు వెంకటేశ్వరరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సామాజిక కార్యకర్త కుదరవెల్లి బసవయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి స్థలం అన్యాక్రాంతం అయిందని తాను గత ఎన్నో ఏళ్లుగా పూర్తి ఆధారాలతో పోరాటం చేస్తున్నప్పటికీ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏ ఒక్కరూ పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎవరిని ఇబ్బంది పెట్టాలనే ఆలోచన కానీ వ్యక్తిగతంగా ఎవరిపైన ఎలాంటి కక్ష సాధింపులు స్వార్థం లేదని అన్నారు. అన్ని ఆధారాలు ఉండి కూడా పేదలకు ఉపయోగపడే ప్రభుత్వ ఆసుపత్రి స్థలం కబ్జాకు గురి కావడం దానిని కాపాడాల్సిన అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యంగా ఉండటం క్షమించరాని నేరం అన్నారు. 100 పడుకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయితే అన్యాక్రాంతం అయిన భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కష్టతరం అవుతుందని తన పోరాటం చివరి అంశానికి వచ్చిందని ఇక చేసేదేమీ లేక విసుగు చెంది దీక్ష చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కలగజేసుకొని అన్యాక్రాంతమైన ప్రభుత్వ ఆసుపత్రి భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం అయ్యేంతవరకు తన పోరాటం ఆగదని తెలిపారు...

## ఈనెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయండి..

శేరిలింగంపల్లి సీనియర్ నేత గుర్ల తిరుమలేష్.

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



ఈ నెల వరంగల్ జిల్లా కేంద్రం గా బి ఆర్ఎస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రజతోత్సవ సభను విజయవంతం చేయవలసింది గా శేరిలింగంపల్లి నియోజక వర్గం బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉద్యమ నేత గుర్ల తిరుమలేష్ విజ్ఞప్తి చేశారు. 2001లో ప్రారంభమైన ఉద్యమ పార్టీ పద్నాలుగేళ్ల పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వేలాది మంది ఉద్యమ కారులకు దిశా నిర్దేశం చేసిన తెలంగాణ బాపు కేసీఆర్ వ్యూహ చతురత, రాజకీయ ఎత్తుగడలతో తెలంగాణ రాష్ట్ర ప్రజల కళ సాకారం చేసిన సవ్యసాచి కేసీఆర్ చరిత్ర ను ఎవ్వరు ప్రజల హృదయాలలో నుండి చెరిపి వేయాలని చూసిన చెరగని చరిత్ర అని ఆయన తెలిపారు. అలాగే తొమ్మిదిన్నర ఏళ్ల బి ఆర్ ఎస్ పాలన ప్రజారంజకమైన పాలనను అందించిన ఘనత కూడా కేసీఆర్ ది అని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలు కేసీఆర్ కు ఉన్న చిత్త శుద్ధి కాంగ్రెస్ పార్టీ కి లేదని ఉద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ మాయమాటల తో అమలు కానీ ఆరు గ్యారంటీ పథకాల ఆశ చూపి అధికారం లోకి వచ్చి నేడు ప్రజల దృష్టిలో పలుచన అయ్యిందని ఎద్దేవా చేశారు. పల్లెనుండి విశ్వనగరం కూడా కేసీఆర్ పాలనే కావాలని అంటున్న అశేష మైన ప్రజల మాట అక్షర సత్యం అని ఆయన తెలిపారు. ఈ సభ సక్సెస్ తో కాంగ్రెస్ పార్టీ పై ప్రజలలో ఎంత వ్యతిరేకత ఉందో తేట తెల్లం అవుతుందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రం కి బి ఆర్ఎస్ పార్టీ పాలనే కావాలని కేసీఆర్ సారు మళ్లీ రావాలని ప్రజల ఆకాంక్ష నెరవేరే రోజులు దగ్గర లో ఉన్నవి అని దానికి అనుగుణంగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతీ ఒక్కరు ఈ రజతోత్సవ సభ సక్సెస్ కొరకు కృషి చేయాలని పత్రికాముఖంగా తెలియజేశారు.

## డైమండ్ జ్యువెలర్స్ ను ఆదరించాలి

బంగారు ఆభరణాల కొనుగోలుపై ఉచిత ఇన్సూరెన్స్

**సూర్యాపేట,అక్షితప్రతినిధి:**

సరికొత్తమోడల్స్,అద్భుతమైన డిజైన్లతో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ షోరూంను సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఆదరించాలని డైమండ్ జ్యువెలర్స్ ప్రొప్రైటర్లు తెడ్ల పురుషోత్తం, పోలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని నేషనల్ హైవే సర్వీస్ రోడ్డులో సీఎంఆర్ షాపింగ్ మాల్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన డైమండ్ జ్యువెలర్స్ గోల్డ్, డైమండ్స్, అండ్ సిల్వర్ ఆభరణాల షోరూంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దపెద్ద నగరాలకు వెళ్లకుండా సూర్యాపేట పట్టణంలోనే సరికొత్త మోడల్స్, అద్భుతమైన డిజైన్లతో మన్నికైన ధరతో అందించేందుకు డైమండ్ జ్యువెలర్స్ నుప్రారంభించినట్లు తెలిపారు.సూర్యాపేటలోమొట్టమొదటిసారిగా బంగారుఆభరణముల కొనుగోలుపై ఉచితఇన్సూరెన్స్ నుప్రవేశపెట్టినట్లుతెలిపారు.దీని వల్ల బంగారు ఆభరణాలకు ఊహించని నష్టం, దొంగతనం జరిగినప్పుడు మరింత భద్రత లభిస్తుందన్నారు.తమ షోరూమ్ నందు కొనుగోలు చేసినఆభరణాలకుఅత్యాధునిక క్యారెట్ మీటర్ ద్వారా ప్యూరిటీ సర్టిఫికెట్ ఇవ్వనున్నట్లుచెప్పారు.బంగారు ఆభరణాల కొనుగోలు కలలను నిజం చేసేందుకు ప్రతినెల కొంత మొత్తం పొదుపు చేసేలా సేవింగ్స్ స్కీమ్ కూడా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. డైమండ్ జ్యువెలరీకస్,వినియోగదారుల నమ్మకమే అతిపెద్ద చిహ్నమని అన్నారు.డైమండ్ జ్యువెలర్స్ సేవలను అన్ని వర్గాల ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫరూఖ్, వనమా వెంకన్న, తెడ్ల ప్రభాకర్, అఖిల్, పవన్,ఉమా, రుక్మిణి, అనురాధ,పల్లవి, దివ్య, మమత తదితరులు పాల్గొన్నారు.



## పహల్గామ్ ఉగ్రవాద దాడి పట్ల తీవ్ర నిరసన




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కాశ్మీర్ లో టూరిస్ట్ యాత్రికుల పై జరిగిన ఉగ్ర వాద దాడి దుశ్చర్యల పట్ల. శేరిలింగంపల్లి నియోజక వర్గం చందా నగర్ లో పహల్గామ్ ఉగ్రవాద దాడిని నిరసిస్తూ జరిగిన మౌన ప్రదర్శనలో యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు పాల్గొన్నారు .ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, అమరుల మృతి పట్ల వారికి అంజలి ఘటిస్తూ నిరసన కార్యక్రమం ను చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ , ఎం.బి.సి కార్పొరేషన్ చైర్మన్ జేరిపాటి జైపాల్ , సీనియర్ నేతలు మిరియాల రాఘవరావు, మిరియాల ప్రీతం , మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ సభ్యులు ఘనంగా పాల్గొన్నారు.

## సర్కారు బడికి అడ్మిషన్లు ప్రారంభం...

మమ్ములను నమ్మండి పిల్లలను చేర్పించండి..



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కోదాడ పట్టణంలో పీఎంసీ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనాయని పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డి మార్కండేయ తెలిపారు శుక్రవారం నాడు ప్రైవేటు పాఠశాల ల నుండి వచ్చిన శ్రీరాముల వీర వెంకట మోక్షిత్ చారి %ం/శీ% నాగ చారి, నయా నగర్ కోదాడ ,విద్యార్థికి 2025-26 విద్యా సంవత్సరం నకు ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియంలోకి అడ్మిషన్ ఇవ్వడం జరిగింది.పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ మాట్లాడుతూ జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కో ఎడ్యుకేషన్, తెలుగు ఇంగ్లీష్ మీడియం, నాణ్యమైన విద్య, పిల్లలకు కావాల్సిన మౌలిక వసతులు కలిగి ,అర్హత అనుభవం అంకితభావంగల ఉపాధ్యాయులతో బోధన జరుగుతున్నదని అన్నారు చదువుతోపాటు సంస్కారం మీద దృష్టి పెడుతున్నాము. పాఠశాలకు రండి చూడండి పరిశీలించండి నమ్మకంతో పిల్లల్ని చేర్పించండి అని తల్లిదండ్రులను కోరారు. ఉపాధ్యాయులు ఎస్.కె ఖా జామీయా, వేణు కుమార్, శ్రీనివాస్, బడుగుల సైదులు, సురేష్, సందీప్ రెడ్డి, జానీ, విజయ పాల్గొన్నారు.

## ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఉగ్ర దాడుల పట్ల నిరసన...




**మియాపూర్ అక్షిత ప్రతినిధి..**


పహల్గామ్ ఉగ్రదాడిని నిరసిస్తూ ముస్లిం సోదరులందరూ నిరసన వ్యక్తం చేశారు. వేలాది సంఖ్యలో రోడ్లపైకి వచ్చి నినాదాలతో హోరెత్తించారు. భారతీయులపై దాడి చేసిన ఉగ్రవాదులను మట్టుబెట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం రోజు నమాజ్ అనంతరం మసీదు కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ఇలియాస్ షరీఫ్ మియాపూర్ లో సుచ్నా మేరే కో భారీ సంఖ్య లో ర్యాలీగా పాదయాత్ర. నిర్వహించారు. హిందూ ముస్లిమ్ భాయ్ బాయి అంటూ నినాధాలు చేశారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న వారందరికీ ఇలియాస్ షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక
www.aakshitha.com
సినిమా
CINEMA



# రాజా సాబ్ క్రేజీ అప్‌డేట్ లోడింగ్.. ఫ్యాన్స్ ఫుల్ వెయిటింగ్

కల్కి చిత్రం తర్వాత ప్రభాస్ నుండి మరే చిత్రం రాలేదు. ఇప్పుడు ఫ్యాన్స్ అంతా కూడా డార్లింగ్ నటిస్తున్న రాజా సాబ్ చిత్రం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఈ సినిమా చాన్నాళ్లుగా షూటింగ్ జరుపుకుంటుంది. అదుగో వస్తుంది, ఇదిగో వస్తుంది అని ఊరిస్తున్నారే తప్ప మూవీకి సంబంధించి అప్‌డేట్ కూడా ఇవ్వడం లేదు. అయితే ప్రభాస్ అభిమానుల సహనానికి పరీక్ష పెడుతూ వచ్చిన మేకర్స్ ఎట్టకేలకి ప్రమోషన్స్ పరంగా ఒక అడుగు ముందుకేసినట్టు తెలుస్తుంది. ఇప్పుడు టీజర్ రెడీ చేసే పనుల్లో బిజీగా ఉన్నారట. తమన్ రీ రికార్డింగ్ మొదలుపెట్టేశాడు. మే నెల మధ్యలో టీజర్ లాంచ్ ఉంటుందని తెలుస్తుంది.అయితే టీజర్‌తో పాటు రిలీజ్ డేట్ కూడా అనౌన్స్ చేస్తారా లేదా అనేది సందేహంగా మారింది. ప్రస్తుతానికి డేట్ లేకుండా వీడియో సిద్ధం చేస్తున్నారని, ప్రభాస్ త్వరగా తన బ్యాలెన్స్ షూటింగ్ కంప్లీట్ చేస్తే రిలీజ్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది. లేదంటూ కమింగ్ సూన్ అనే వేస్తారు. ప్రభాస్ తిరిగి వచ్చి బ్యాలన్స్ షూట్ కు సంబంధించిన కాల్ షీట్ల క్లారిటీ ఇస్తే అందులో పొందుపరుస్తారని, లేదంటే కమింగ్ సూన్ తప్ప ఇంకేం ఉండదని అంటున్నారు. ముందుగా ఏప్రిల్ 10న రిలీజ్ చేస్తామని ప్రకటించారు కానీ, అన్నీ అనుకున్నట్లు జరగకపోవడంతో సినిమాని వాయిదా వేశారు.



# ప్రేమంటేతో థ్రిల్ ప్రాప్తి..



ప్రియదర్శి, ఆనంది, సుమ కనకాల ప్రధాన పాత్రధారులుగా రూపొందుతోన్న చిత్రం 'ప్రేమంటే'. 'థ్రిల్-యూ ప్రాప్తిరస్తు' అనేది ఉపశీర్షిక. నవనీత్ శ్రీరామ్ దర్శకుడు. జాన్వీ నారంగ్, పుస్కూర్ రామ్‌మోహన్‌రావు నిర్మాతలు. రానా దగ్గుబాటి సమర్పణలో రూపొందుతోన్న ఈ చిత్రం నిర్మాణ దశలో ఉంది. తాజాగా ఓ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. ప్రధాన తారాగణం పాల్గొన్న ఈ షెడ్యూల్‌లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఓ వైవిధ్యమైన కథాంశంతో ఈ సినిమా రూపొందుతున్నదని, కథనం ఈ సినిమాకు ప్రధానబలంగా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ చిత్రానికి కెమెరా: విశ్వనాథ్‌రెడ్డి, సంగీతం: లియోన్ జేమ్స్, నిర్మాణం: ఎస్‌వీసీఎల్‌ఎల్‌పీ, స్పిరిట్ మీడియా.

# గోపీచంద్ కొత్త చిత్రం

గోపీచంద్ కొత్త చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రం ద్వారా కుమార్ సాయి దర్శకుడిగా పరిచయమవుతున్నాడు. గతంలో ఇదే బ్యానర్‌లో గోపీచంద్ 'సాహసం' వంటి సక్సెస్‌ఫుల్ సినిమాలో నటించారు. థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కించనున్న ఈ సినిమా ద్వారా మలయాళీ నటి మీనాక్షి దినేష్ తెలుగులో నాయికగా అరంగేట్రం చేస్తున్నదని, భారీ వ్యయంతో నిర్మించబోతున్నామని, త్వరలో షూటింగ్ ప్రారంభిస్తామని మేకర్స్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: శామ్‌దత్ ఐఎస్‌సీ, సమర్పణ: బాపినీడు, దర్శకత్వం: కుమార్ సాయి.





# 'రావు బహదూర్'గా సత్యదేవ్

కెరీర్ ఆరంభం నుంచి వైవిధ్యమైన కథా చిత్రాల్లో నటిస్తూ గుర్తింపు తెచ్చుకున్నారు నటుడు సత్యదేవ్. ప్రస్తుతం ఆయన 'కేరాఫ్ కంచర్ల పాలెం' ఫేమ్ వెంకటేష్ మహా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నారు. బ్రిటీష్‌కాలం నాటి కథ ఇదని సమాచారం. తాజాగా ఈ చిత్రానికి 'రావు బహదూర్' అనే టైటిల్‌ను ఖరారు చేసే ఆలోచనలో చిత్ర బృందం ఉన్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని మేకర్స్ త్వరలో అధికారికంగా ప్రకటించనున్నారని సమాచారం.



# వాళ్ల అడ్డదారులు వాళ్లకుంటాయి

'షూట్ చేస్తున్న సన్నివేశాలను ఎలాగైనా లీక్ చేయాలనే కుట్రపూరిత భావన మనసులో ఉన్నప్పుడు.. మనం ఎన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నా.. వాళ్ల అడ్డదారులు వాళ్లకుంటాయి. సెక్యూరిటీ కళ్లు కప్పడం పెద్ద విషయం కాదు.' అని హీరో నాని అన్నారు. మహేశ్‌బాబుతో అగ్ర దర్శకుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రానికి సంబంధించిన కొన్ని విజువల్స్ నెట్టింట వైరల్ అయిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై రీసెంట్‌గా హీరో నాని స్పందించారు. ఇంకా చెబుతూ 'రాజమౌళి లాంటి గొప్ప దర్శకుడి సినిమా అంటే వివిధ శాఖల్లో వేలాదిమంది కళాకారులు పనిచేస్తుంటారు. లొకేషన్‌ని పరిశీలించడానికే ఓ టీమ్ ఉంటుంది. సెల్‌ఫోన్లు లొకేషన్‌లోకి అస్సలు అనుమతించరు. అయినా విజువల్స్ లీక్ అయ్యాయి. ఇక్కడ మనం ఎవ్వరినీ నిందించలేం. ఎందుకంటే సెక్యూరిటీ వాళ్లకు కూడా అంతుచిక్కని విషయాలు అక్కడ జరుగుతాయి. చెకింగ్ టైమ్‌లో సెల్‌ఫోన్ తీసి సెక్యూరిటీకిచ్చేస్తారు. వాళ్లేమో ఫోన్ తీసుకుని లోపలికి వదిలేస్తారు. అయితే.. ఆ వెళ్లిన వాళ్ల దగ్గర మరో ఫోన్ ఉంటుంది. ఎవ్వరికీ తెలియకుండా ఫొటోలు, వీడియోలు తీసేస్తారు. మనం ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఇలాంటివి జరుగుతూనే ఉంటాయి. జేబులోంచి ఫోన్ తీసి ఇచ్చేసిన తర్వాత.. మరో ఫోన్ వాళ్ల దగ్గర ఉంటుందని సెక్యూరిటీ వాళ్లయినా ఎలా ఊహిస్తారు చెప్పండి?!. ఏదేమైనా ఈ విషయంలో సెక్యూరిటీవాళ్లను ఇంకాస్త అప్రమత్తంగా, మరింత కఠినంగా ఉండమంటే.. ఇలాంటివాటిని కొంతవరకూ అడ్డుకట్ట వేయవచ్చు.' అంటూ చెప్పుకొచ్చారు నాని.

# యశోద హాస్పిటల్ లో అరుదైన వైద్య చికిత్స

ఖమ్మం /అక్షిత బ్యూరో :



యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ హైద్రాబాద్ నందు డాక్టర్ విశ్వేశ్వరరావు బాల సుబ్రహ్మణ్యం (ఎండీ డిఎన్ బి డిఎం పల్మోనాలజీ – గోల్డ్ మెడల్ ఫెలోషిప్ ఇన్ స్లీప్ మెడిసిన్ గోల్డ్ మేడల్ ) ఖమ్మం ప్రెస్ క్లబ్లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో సీనియర్ కన్సలెంట్ పరివాలిస్ట్ గా ఉన్నారని ఖమ్మం నుండి మూడు నెలల క్రితం వెంకట రాములు అనే పేషంట్ కడుపులో బాగా రక్తం వచ్చి సీరియస్ కండిషన్ లో రావడం జరిగిందని వెంటనే ప్రోపోస్కోప్ టెస్టింగ్ చేసామని ఇది చాలా అడ్వాన్స్ వ్యాలీబుల్.ఈ ప్రోపోస్కోప్ టెస్టింగ్ కడుపులో ఎక్కువగా ఎక్కడ నుండి రక్తం వస్తుందో ఆ స్పాట్ ని ఐడెంటి చేస్తుంది.అలా గుర్తించడం వల్ల రక్తం ఎక్కువ రాకుండా కంట్రోల్ చేయవచ్చు.ఇది చాలా అడ్వాన్స్ కంట్రోల్ చేసిన తర్వాతకి రక్త పరీక్షలు చెయ్యగా ఆటో యూమీ నుండి రక్తం వచ్చిందని తెలిసింది. కోటిలో ఒకరికి అలా రక్తం వస్తుందని అన్నారు.దీనిని శరీరం ఐడెంటి చేయలేదు.చాలా మంది దగ్గు వచ్చినప్పుడు నోట్లో నుండి రక్తం వస్తే అది క్యాన్సర్ లంగ్స్ ప్రాబ్లం టీబి అని అనుకుంటారు.కానీ ఇది అలాంటిది కాదు.సహజంగా మెజార్టీ పేషంట్ ఆక్సిజన్ శాతం తగ్గి వెంటి లెటర్ పై ఉంటాడు.ప్రజెంట్ మా దగ్గరకు వచ్చిన పేషెంటు కు రక్తం రావడం తగ్గిందని కండిషన్ బాగానే ఉందని అబ్జర్వేషన్ లో ఉంచామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యశోద హాస్పిటల్ సోమాజిగూడ బ్రాంచ్ కార్పొరేట్ రిలేషన్షిప్ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీధర్ రావు మేనేజ్మెంట్ బాలకృష్ణ పాల్గొన్నారు.

# నేలకొండపల్లి డిసిఎంఎస్ కేంద్రాన్ని రైస్ మిల్లును సందర్శించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం /అక్షిత బ్యూరో :

నేలకొండపల్లి మండలంలో గల జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ (డిసిఎంఎస్) కేంద్రాన్ని రాజేశ్వరపురం లోని అరుణచల రైస్ మిల్లును శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. దాన్యం, కొనుగోలు ట్రాన్స్పోర్ట్ కాంటాలు బిల్లులు తదితర అంశాలపై రైతులతో మాట్లాడారు. మిల్లర్లతో మాట్లాడారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మిల్లర్లకు అధికారులకు సూచించారు. దాన్యం కొనుగోలు నుండి రైస్ మిల్లులకు తరలింపు వరకు కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సిఐ సంజీవ్ ఎస్సై సంతోష్ పాల్గొన్నారు.

# పహల్గామ్ మారణకాండ ను తీవ్రంగా ఖండించినఎంపిజె జిల్లా అధ్యక్షుడు ఖాసిమ్

ఖమ్మం/అక్షిత బ్యూరో :



పహల్గామ్ మారణకాండ ఎంపిజే జిల్లా అధ్యక్షుడు షేక్ ఖాసిం తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయక పౌరుల మృతి పట్ల సంతాపం ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. దేశంలో ఇలాంటి ఘటనలు జరగటం వాంఛనీయం కాదని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మతం ఉండదని అకారణంగా తోటి మానవులను చంపటం మానవత్వం కాదని వాళ్లు మనుషులు కాదని మృగాల కన్నా దారుణంగా ప్రవర్తించారాని విమర్శించారు. ఇలాంటి ఉగ్రవాదులను బహిరంగంగా ఉరితీయాలని పిలుపునిచ్చారు. ఇలాంటి సమయంలో మేధావులు ప్రజాస్వామ్యవాదులు ప్రతి ఒక్కరూ శాంతి సామరస్యం కోసం పాటుపడాలని విజ్ఞప్తి చేశారు.మృతుల కుటుంబాలకు సంపూర్తిగా న్యాయం చేకూర్చాలని కోరారు. ఈ సంఘటన జరిగిన దానికి మతం రంగు పులమటం ఆనవాయితీగా మారిందని ఇది ప్రమాదకర ధోరణి దీనికి స్వస్తి పలకాలని హితవు పలికారు.

# లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో మెగా ఉచిత గుండె వైద్య శిబిరం

నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.

నేరేడుచర్లలో మెగా ఉచిత వైద్య శిబిరం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జ్యోతి హాస్పిటల్, మిర్యాలగూడ వారి సౌజన్యంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ ఎడవల్లి అశోక్ రెడ్డి ప్రారంబించారు.ఈ శిబిరంలో గుండె, గ్యాస్ట్రో, కిడ్నీలో రాళ్లు, మోకాళ్ళ నొప్పులు వంటి ఆరోగ్య సమస్యలపై ప్రముఖ వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రామస్వామి, జ్యోతి హాస్పటల్ యాజమాన్యం డాక్టర్ మువ్వ రామారావు పాల్గొని మాట్లాడుతూ..."ప్రస్తుతం గుండెపోటు వల్ల మరణాలు అధికమవుతున్నాయి. అలాంటి పరిస్థితుల్ని ముందుగానే గుర్తించి సరైన వైద్యం అందించగలిగితే గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవచ్చు. ప్రజలు ఈ క్యాంపులను ఉపయోగించుకొని ఆరోగ్య పరిరక్షణలో ముందుండాలి" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో, –జోన్ చైర్మన్, చల్లా ప్రభాకర్ రెడ్డి – క్లబ్ కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి యూసుఫ్ చార్టర్ ప్రెసిడెంట్, కొణతం సీతారాంరెడ్డి – డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు, హాస్పటల్ యాజమాన్యం %ాఖ% సైదా, లయన్స్ క్లబ్ సభ్యులు గుండా సత్యనారాయణ, మాశెట్టి సైదయ్య, చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, చిలకరాజు శ్రీను, మూలగుండ్ల వెంకటరెడ్డి, బసవ కోటేశ్వరరావు, మరియు లాయర్ విశ్వనాథం ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# భూ భారతి చట్టం రైతుల చుట్టం





## అవగాహన సదస్సులోఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్

అక్షిత న్యూస్,వేములపల్లి:

తెలంగాణ ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టం రైతుల చుట్టం అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి– బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండలం సల్కునూరు ఎక్స్ రోడ్డు లోని ఎల్లమ్మ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన భూ భారతి చట్టం పై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిలుగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, తెలంగాణ శాసన మండలి సభ్యుడు కేతావత్ శంకర్ నాయక్ .జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ ,లు పాల్గొన్నారు.ఈ సందర్బంగా తెలంగాణ గేయం ఆలపించి, పిపిటి, చదివి వినిపించి రైతులకు భూ భారతి కొత్త ఆర్ఆర్ చట్టం – 2025 పై అవహన కల్పించారు. అనంతరం రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు మాట్లాడుతూ భూ భారతి చట్టం రైతుల చుట్టం అని భూ వివాదల శాశ్వత పరిష్కారానికి తెచ్చిందే భూ భారతి చట్టం అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డులాగా ప్రతి భూమికి భూదార్ కార్డు ఉంటుందన్నారు. భూమి రికార్డులను మోసపూరితంగా మార్చి ప్రభుత్వ, భూధాన్, అసైన్డ్, దేవాదాయ, భూములను ఎవరైనా పట్టా చేసుకుంటే అలాంటివాటిని రద్దు అధికారాలు సి సి ఎల్ ఎ కు ఉంటాయన్నారు. కొత్త చట్టంలో అప్పీలు వ్యవస్థను తెచ్చమని, ఎవరి భూమి అయిన వేరే వాళ్ళకు తప్పుగా నమ్మోదైతే ఎమ్మార్వో, ఆర్డీవో, జేసీ, కలెక్టర్ కు అప్పీలు చేసుకొనిపరిష్కరించుకోవచ్చాన్నారు.ప్రతి గ్రామానికి గ్రామ పరిపాలన అధికారులను నియమించడంతో రైతులకు రెవిన్యూ పరమైన అన్ని సేవలు గ్రామంలోనే అందుతాయన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపే తం చేసి రైతులకు ప్రజలకు అన్ని సేవలు అందించేలా భూ భారతి చట్టం ఉపయోగప్ దుతుందన్నారు. ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం పూర్తి పారదర్శకంగా ఉంటుందని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ 14 నెలలు పాటు శ్రమించిన నిపుణుల కమిటీ వివిధ కోణాలలో అధ్యయనం చేసి భూభారతి చట్టం తీసుకొని రావడం జరిగిందన్నారు.భూభారతి చట్టం అమలుతో రైతులు సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని, త్వరలోనే గ్రామాల వారిగా గ్రామ సభలు నిర్వహించి రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి సమస్యలను క్రమ క్రమంగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. భూ భారతి లో ప్రణాళిక బద్దంగా భూ సమస్యలు పరిష్కారమవుతాయని, గ్రామ సభలలో చిన్న చిన్న సమస్యలు ఎక్కడికక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రైతులు భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. వేములపల్లి తహశీల్దార్ పుష్పలత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శారదా దేవి,నాయబ్ తహసిల్దార్ కోటేశ్వరి, మండల రెవిన్యూ ఇన్స్ పెక్టర్ లు మహేందర్ రెడ్డి, స్పందన రెడ్డి, మాజీ ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య,మాజీ వైస్ ఎంపీపీ పాదురి గోవర్ధన శశిధర్ రెడ్డి, తోపాటు వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

## కలెక్టర్: తేజస్ నంద్ లాల్ పవార్



నడిగూడెం, అక్షిత న్యూస్:

పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు తెలంగాణ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కాగిత రామచంద్రపురం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాల పరిశీలన సందర్భంగా నీలం శైలజ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించిన అనంతరం ఆమెతో మాట్లాడుతూ పునాది పూర్తి అవ్వగానే లక్ష రూపాయలు అకౌంట్ లో పడినాయా అని అడగగా లక్ష రూపాయలు వచ్చాయని యజమానురాలు సంతోషంగా కలెక్టర్ కి తెలిపారు. గ్రామంలో బేస్మెంట్ లెవెల్ పూర్తి అయిన 35 మంది లబ్ధిదారులకు వారి అకౌంట్ లో లక్ష రూపాయల బిల్లులు జమ అయినట్లు హౌసింగ్ ఏఈ జై మూర్తి కలెక్టర్ కు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్, ఆర్డీఓ సూర్యనారాయణ,ఎడిఎ యల్లయ్య,మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్,తహసీల్దార్ సరిత,ఎంపిడిఓ సంజీవయ్య,పిఎసిఎస్ చైర్మన్ లు కొల్లు రామారావు,గోసుల రాజేష్,పంచాయతీ కార్యదర్శిలు ఉమారాణి,అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న ఐపీఎస్ అధికారి రూపేష్

కొమురవెల్లి అక్షిత న్యూస్:

కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి వచ్చిన ఐపీఎస్ అధికారి రూపేష్ ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఐపీఎస్ అధికారి వారి కుటుంబ సభ్యులతో వచ్చి మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసుకొని పట్నాలు బోనాలు స్వామి వారికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారి ప్రసాదం శేష వస్త్రంలో అందించారు.అలాగే స్వామి వారిచిత్రపటాన్నిఅందించారు.ఈ కార్యక్రమంలో చేర్యాల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మరియు కొమరవెల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజుగౌడ్, పాల్గొన్నారు.



# మలేరియా వ్యాధితో జాగ్రత్త పడండి

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్



ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో గల బస్తి దవాఖానలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ప్రపంచ మలేరియా దినోత్సవం జరుపుకున్నారు. ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అఖిల్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా, జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రత్యేకంగా వాన కాలంలో నిలిచిన నీటిమీద దోమ వాలడం వలన ప్రజలు మలేరియా బారిన పడతారని, అలా మలేరియా బారిన పడకుండా ఉండాలంటే వానాకాలంలో నీటి నిల్వలను అరికట్టాలని, మొక్కలపైన దోమల వాడకుండా మొక్కలకు పిచికారి చేయాలని, అదేవిధంగా ప్రజలు దోమతెరను వాడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బస్తీ దవాఖాన స్టాఫ్ నర్స్ విజేత, నాయకులు చెరుకూరి కిషన్, యాచారం యాదయ్య, కొండ్రు భాస్కర్, మున్సిపాలిటీ కార్మికుల సూపర్వైజర్ పెదగారి లక్ష్మయ్య, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో నేడే శత చండీ యాగం ప్రారంభం

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలోని శ్రీ భవానీ రుద్రేశ్వర ఆలయంలో ఈరోజు శనివారం నుండి బుధవారం రోజు వరకు శ్రీ రుద్ర సహిత శత చ%శీ%డీ యాగం లోక కల్యాణం కోసం నిర్వహిస్తున్నట్లు చేర్యాల జాక్ చైర్మన్ భైరవభట్ల చక్రధర్ తెలిపారు. పంచ అహినిక దీక్ష తొ వేద పండితులు నిర్వహిస్తున్న శత చ%శీ%డీ యాగం వలన చేర్యాల జనగామ సిద్దిపేట పరిసర గ్రామాలు సస్యశ్యామలం కావాలని సమృద్ధిగా వర్షాలు కురవడంతో పంటలు సాగు పెరిగి ప్రజలు అందరూ సంతోషంగా జీవించాలని కోరుకుంటున్న ట్లు జాక్ చైర్మన్ చక్రధర్ తెలిపారు. జరిగే యాగంలో వంద మంది వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, అనఘా ఫౌండేషన్ నాగిళ్ల హరికృష్ణ అన్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు,ఎంపిలు, చేర్యాల ప్రాంతా అన్ని పార్టీల నాయకులు వేల సంఖ్యలో మహిళలు పాల్గొంటార ని హరికృష్ణ తెలిపారు. ఈ యాగంలో పాల్గొనేవారు గంగాధర కేదారి ఘనాపాఠి, వేద పండితులు కాప్రా గురూ జి, మాధవ నంద స్వామి, భైరవబట్ల సీతారాం శర్మ తదితరులు పాల్గొంటున్నారని అన్నారు.



# జమ్ము కాశ్మీర్ పహల్గాములో జరిగిన టెర్రరిస్టుల అకృత్యాల పట్ల నిరసన



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

జమ్ము కాశ్మీర్ పహల్గాములోజరిగిన టెర్రరిస్టుల అకృత్యాల పట్ల మాదాపూర్ డివిజన్ జీ. హెచ్. ఎం. సి వార్డు ఆఫీసు వద్ద పారిశుధ్య కార్మికుల సూపర్ వైజర్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేసి కొవ్వొత్తులు వెలిగించి మరణించిన వారి కి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో మాదాపూర్ డివిజన్ పారిశుధ్య కార్మికులు వివిధ కాలనీల కి చెందిన ప్రజలు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడికి వ్యతిరేకంగా సూరారం డాక్యుమెంట్ రైటర్ల నిరసన

**అక్షిత న్యూస్ / గాజులరామారం :**






జమ్ము కాశ్మీర్‌లోని పహల్గామ్ వద్ద ఏప్రిల్ 22న చోటుచేసుకున్న ఉగ్రవాద దాడిలో 28 మంది అమాయకులు మృతి చెందిన దారుణ ఘటనపై దేశ వ్యాప్తంగా తీవ్ర ఆవేదన వ్యక్తపరుస్తూ , ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్లు శుక్రవారం నల్ల బ్యాచులు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ, అమరులైన వారికి నివాళులర్పిస్తూ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. డాక్యుమెంట్ రైటర్ల సంఘం ప్రతినిధి రవీందర్ ముదిరాజ్ మాట్లాడుతూ, దేశంలో ఎక్కడైనా జరగే ఉగ్రదాడి ప్రతి భారత పౌరుని గుండెల్ని కలచివేస్తోంది. ఇలాంటి దారుణ సంఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు చేపట్టాలి. అమాయక ప్రజల ప్రాణాలు కాపాడేందుకు బలమైన ఇంటెలిజెన్స్ వ్యవస్థ అవసరం అని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు ఉగ్రవాదాన్ని నిషేధించే విధంగా ప్రజలందరూ ఒకటిగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “మన దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను మరిచిపోలేం. వారి కుటుంబాలకు మద్దతుగా నిలవాలి,” అంటూ వారు సమాజంలో ప్రతి ఒక్కరు మానవతా విలువల పట్ల చైతన్యంతో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పట్ల తమ వాణిని తెలియజేస్తూ, భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.

# ఇంటర్మీడియట్ స్టేట్ ఐదవ ర్యాంకు... సాధించిన పాత కోటి లక్ష్మీ ప్రణవిని అభినందించిన కోడూరు శివకుమార్ గౌడ్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రణవి విద్యార్థి దశ నుంచే ఒక వ్యక్తి నిర్దిష్ట లక్ష్యం చేసుకుని చదివితే ఆ లక్ష్యాన్ని అవలీలగా చేరవచ్చని నిరూపించింది వివరాల్లోకి వెళితే జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామానికి చెందిన పాతకోటి మల్లేశం పద్మ కూతురు లక్ష్మీ ప్రణవి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసి లో 440 మార్కులకు గాను 434 మార్కులు సాధించి రాష్ట్రంలోనే ఐదవ ర్యాంకు సాధించిన వ్యక్తిగా నిలిచింది లక్ష్మీ ప్రణవి రాష్ట్రంలో ఐదవ ర్యాంకు సాధించినందుకు గాను ఆ గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరు శివకుమార్ గౌడ్ మరియు గ్రామస్తులు అభినందించారు పై చదువులు చదివి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

## బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

చేర్యాల, అక్షిత ప్రతినిధి: చేర్యాల మండలం పోతిరెడ్డీపల్లి గ్రామ0లో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. జనగామ నియోజవర్గ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపు మేరకు, బిఆర్ఎస్ పార్టీ వరంగల్లో జరిగే రాజతోత్సవ సభకి పార్టీ నాయకులు స్వచ్చంధగా డబ్బులు విరాళాలుగా అందజేస్తున్నారని, బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ తెలిపారు. పోతిరెడ్డీపల్లి గ్రామం నుండి ప్రతి ఇంటి కి ఒకరు కదిలేలా ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జింకల పర్వతాలు యాదవ్ 10.000 వేలు, గర్నేపల్లి చంద్రం 10.000 వేలు, గూడూరు బాలరాజు 5.000 వేలు, కత్తుల శ్రీనివాస్ రెడ్డి 5.000 వేలు, మెడబోయిన కుమార్ 5.000 వేల రూపాయల చొప్పున విరాళాలను జమ చేసి గ్రామ కమిటీ కి అందచేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈనెల 27న జరిగే చలో వరంగల్ సభకు అత్యధికంగా ప్రజలు తరలి సభను విజయవంతం చేయాలని కోరారు.



# రజతోత్సవ సభకు భారీ సంఖ్యలో తరలుదాం

**వరంగల్ సభతో కాంగ్రెస్ కు సెగ**

**ఇంటింటికీ, ఊరూరా తరలిరావాలని ప్రజలకు పిలుపు**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ అక్షిత ప్రతినిధి**

బీఆర్ఎస్ 25 వసంతాల రజతోత్సవ సభతో కాంగ్రెస్ మోసపూరిత హామీలు, దాష్టికం వెల్లడి కానున్నాయని కోదాడ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు. ఈ నెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రతి పల్లె, గడప నుంచి ఒక్కొక్కరు చొప్పున హాజరు కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన వారి నివాసంలో మాట్లాడారు. అమలుకు సాధ్యం కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పాలన చేతులెత్తేసిందని విమర్శించారు. ముఖ్యమంత్రిని అని చెప్పుకునే ఉత్తంకుమార్ రెడ్డి కోదాడ, హుజూర్నగర్లలో నిధుల వరద.. అభివృద్ధి జాడ ఎక్కడ అని ప్రశ్నించారు. కోదాడలో మా ప్రభుత్వంలో చేసిన అభివృద్దే కనిపిస్తుంది తప్ప కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని ధ్వజమెత్తారు. కోదాడ నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేల సంఖ్యలో కదలి రావాలని, ప్రతి ఊరికి నియోజకవర్గ కేంద్రంగా బస్సులు, ఇతర వాహనాలు ఏర్పాటు చేస్తున్నామని, పెద్ద ఎత్తున హాజరై కాంగ్రెస్ పై ప్రజాగ్రహాన్ని వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలు కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని, కాంగ్రెస్ సంవత్సరన్నర కాలానికే ప్రజాగ్రహానికి గురైందని విమర్శించారు. మళ్లీ కెసిఆర్ పాలనను కోరుకుంటున్నారని, రజతోత్సవ సభ ద్వారా ఇది స్పష్టం కానుందని పేర్కొన్నారు. కోదాడ నియోజకవర్గంలో అది చేస్తాం ఇది చేస్తామని ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి ప్రజలను మోసం చేశారు తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదని ఆరోపించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ కు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని ధ్వజమెత్తారు. నియోజకవర్గంలో ఎక్కడ ఏం జరుగుతుందో ప్రజలంతా గమనిస్తున్నారని తెలిపారు. ప్రజలు కూడా సభకు స్వచ్ఛందంగా తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారని, ఇదే కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేకతకు నిదర్శనమని స్పష్టం చేశారు. కేసీఆర్ పై అభిమానం, బీఆర్ఎస్ చేసిన పరిపాలనపై ఇప్పటికీచర్చించుకుంటున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ప్రసంగం కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ది ఆశయశుద్ధి చిత్తశుద్ధి

**-గాంధేయ మార్గంతో రాష్ట్రం సాకారం**

**-కాంగ్రెస్ మాటలు నమ్మి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు**

**-ఆదివారం వరంగల్ లో జరగనున్న బహిరంగసభను విజయవంతం చేయాలి**

**-ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతమధుసూదన్**

**-ధాన్యం కొనుగోళ్లలో రాజకీయం : మాజీ ఎమ్మెల్యే సండ్ర**

**-బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలిరావాలి : మాజీ ఎమ్మెల్యే కందాళ**



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశయశుద్ధితో చిత్తశుద్ధితో గాంధేయమార్గంలో ఉద్యమం చేసి రాష్ట్ర ఏర్పాటును సాకారం చేశారని 24 ఏళ్లలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. ఆదివారం అనగా 27 ఏప్రిల్ న వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలు భారీగా తరలిరావాలని సూచించారు. శుక్రవారం ఖమ్మంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య కందాళ ఉపేందర్ రెడ్డి తదితరులుతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.ముందుగా జమ్మూ కాశ్మీర్లోని పహెల్గాంలో ఉగ్రదాడిలో మరణించినవారి కోసం మౌనం పాటించారు. తెలంగాణ బిడ్డల ఆకాంక్షలు నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధనే లక్ష్యంగా కేసీఆర్ చూపిన పటిమ మరువరానిదని ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఖమ్మంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పార్టీని స్థాపించి 25 వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా తెలంగాణ ఉద్యమానికి వేదికగా నిలిచిన వరంగల్ జిల్లాలో ఆదివారం రజతోత్సవ సభ జరుగుతుందని వెల్లడించారు. 24 సంవత్సరాల్లో బీఆర్ఎస్ పార్టీ అనేక ఎత్తుపల్లాలను చూసిందని గుప్పెడు మంది ఉద్యమకారులతో ముందుకుసాగిందని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా ముందుకు సాగిందని చెప్పారు. చిత్తశుద్ధి ఆశయశుద్ధితో గాంధేయ మార్గంలో కేసీఆర్ ముందుకు సాగారని, రాష్ట్రం సిద్ధించాక భారత దేశంలోనే గొప్ప రాష్ట్రంగా మలచాలని కేసీఆర్ భావించి అనేక సంస్కరణలు తీసుకువచ్చారని పేర్కొన్నారు.

**మోసపూరిత హామీలిచ్చిన కాంగ్రెస్**

పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ అనేక పథకాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన మోసపూరిత హామీలు నమ్మి ప్రజలు ఆ పార్టీకి పట్టం కట్టారని, 16 నెలల పాలనలోనే కాంగ్రెస్ పార్టీపై తీవ్ర వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పనిచేస్తుందని ప్రజలు ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ముందుకుసాగాలంటే కేసీఆర్ రావాలే అని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో ఏ వర్గం కూడా సంతోషంగా లేదని, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించారు. ఆదివారం వరంగల్ జిల్లా లో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, భవిష్యత్ కార్యాచరణపై కేసీఆర్ దిశానిర్దేశం చేయబోతున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని బీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నారని కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తాము వస్తామని ముందుకు వస్తున్నారని, ఎండల నేపథ్యంలో అనేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ యువతకు మాత్రమే రావడానికి అవకాశమిస్తున్నామని చెప్పారు. జిల్లాకు 30 వేలు రావాలని తమకు పైనుంచి ఆదేశాలు వస్తే ఇప్పటికే 40 వేల మంది బహిరంగ సభకు రావడానికి సిద్దమయ్యారని తెలిపారు.

**ధాన్యం కొనుగోళ్లలో రాజకీయాలు.. సండ్ర వెంకటవీరయ్య**

ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఆరోపించారు. జిల్లాలోని ఏ ప్రాంతానికి వెళ్లినా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బస్తాలు ఇందిరమ్మ కమిటీలకు అప్పగించారని, ధాన్యం కొనుగోళ్లలో కూడా రాజకీయాలు చేస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులే గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు నడుపుతున్నారని, తప్పుడు పద్ధతుల్లో రాజకీయ ప్రేరేపిత కార్యక్రమాలు చేస్తున్నారని ఆరోపించారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు ఇప్పటికైనా ధాన్యం కొనుగోళ్లపై శ్రద్ధ వహించాలని సూచించారు. అధికార యంత్రాంగం వెంటనే అప్రమత్తమై ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆదివారం వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సూచించారు. ఉమ్మడి జిల్లా నుంచి భారీ ఎత్తున ప్రజలు పార్టీ శ్రేణులు హాజరుకావాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వర రావు బానోత్ చంద్రావతి మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం మాజీ ఖమ్మం రూరల్ జడ్పీటీసీ వర ప్రసాద్ కార్పొరేటర్ ఖమ్మం మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్ సీనియర్ నాయకులు ఉద్యమ కారులు ఉప్పల వెంకటరమణ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ భాషబోయిన వీరన్న వేముల వీరయ్య మైనారిటీ నాయకులు తాజుద్దీన్ సీనియర్ నాయకులు అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు ఉద్యమకారులు లింగనబోయిన సతీష్ నాయకులు మంచా నాయక్ బానోత్ రవి జమీల్ షేక్ ఉపేందర్ రెడ్డి ముత్యాల వెంకటప్పారావు సద్దాం షేక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రగతి స్కూల్. మజాకా..

**పార్క్ స్థలం దర్జాగా వాడకం.వాకింగ్ ట్రాక్/గేట్స్ ధ్వంసం..**

**నిరుపయోగంగా స్విమ్మింగ్ పూల్.**

**దర్జాగా పార్క్ స్థలాన్ని వాడేన్న ప్రగతి సెంట్రల్ స్కూల్..**






**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి.ప్రగతి నగర్ నందు సర్వేనెంబర్ 178, 179 నందు దాదాపు రెండు ఎకరాల పైచిలుకు స్థలంలో పార్క్ ఉండేది. కానీ ప్రగతి సెంట్రల్ పాఠశాల వారు పార్కు స్థలాన్ని దశాబ్ద కాలంగా సొంత స్థలం లాగా ప్లే గ్రౌండ్ మరియు బస్సులు మరియు టూ వీలర్స్ పార్కింగ్ గా వాడకంపై గత 2021 లో మేము ఫిర్యాదు చేయగా అప్పటి కమిషనర్ పార్క్ స్థలానికి కాంపౌండ్ వాల్ మరియు వాకింగ్ ట్రాక్ మరియు గేటు పెట్టడం జరిగింది. కానీ గత సంవత్సర కాలంగా మళ్లీ ప్రగతి సెంట్రల్ స్కూల్ కు చెందిన బస్సులు ,టూ వీలర్స్ పార్క్ చేసుకోవడమే కాకుండా, గతంలో కమిషనర్ గోపి అభివృద్ధిలో భాగంగా గేటు మరియు వాకింగ్ ట్రాక్ వేసి అభివృద్ధి చేసిన వాకింగ్ ట్రాక్ మొత్తం మొత్తం ధ్వంసం చేయడమే కాకుండా పార్కులో మొత్తం మట్టితో నింపడం మరియు మళ్లీ అక్రమ పార్క నందు ప్రగతి సెంట్రల్ స్కూల్ వాహనాలు పార్క్ చేయడమే కాకుండా మెయిన్ గేటు విరగొట్టడం మరియు వినియోగంపై చర్యలు తీసుకోవాలి మరియు ప్రస్తుత నిజాంపేట కమిషనర్ తక్షణమే అక్రమంగా పార్కును వినియోగించుకుంటున్న ప్రగతి సెంట్రల్ స్కూల్ పై చర్యలు తీసుకొని, పార్కు అభివృద్ధి చేయాలనీ మరియు సిమ్మింగ్ పూల్ ని వాడకంలోకి తేవాలని , పార్కులు అన్యాక్రాంతం కాకుండా కమిషనర్ కనీసం చర్యలు తీసుకోవాలని ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ల స్వామి, అరుణ్ రావు, మధు, శివ కురుమూర్తి, రాజు, రవి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు..



## ఛలో వరంగల్ పాదయాత్ర..



**నంగునూరు అక్షిత ప్రతినిధి:**

సిద్దిపేట రంగదంపల్లి చౌరస్తాలో ఉన్న తెలంగాణ అమర వీరుల స్తూపం నుండి సిద్దిపేట నియోజకవర్గంలో ఉన్నటువంటి వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు విద్యార్థులు వివిధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాదయాత్ర మొదలుపెట్టారు నంగునూరు మండలంలోని ఈరోజు చేరుకున్నా ము ఈ సందర్భంగా మాజీమంత్రి తన్నీరు హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఇదొక సవాల్ టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నటువంటి పథకాలను మాయం చేసి కొత్త పథకాలు లేకుండా చేస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలోన ఉండే సమస్యలను తెలుసుకోవడానికి ఈ రోజు పాదయాత్ర అని తెలిపారు. నంగునూరు మండలంలో బద్దిపడగ గ్రామనికి చేరుకున్నారు. 27న జరిగే రజత్సవ సభకు నియోజకవర్గంలో ఉన్నటువంటి బిఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల టిఆర్ఎస్ నాయకులు, విద్యార్థి సంఘాలు, మాజీ ఎంపిటీసీలు, సర్పంచులు వివిధ గ్రామాల బిఆర్ఎస్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తాసిల్దార్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండల కేంద్రంలో కొక్యా నాయక్ తండ గ్రామపంచాయతీలో ఎం ఎం ఎస్ రాజన్న కొనుగోలు కేంద్రానీ తహసీల్దార్ హరిప్రసాద్ పరిశీలన చేసి ధాన్యం శుభ్రత తేమ శాతం 17% ఉండేలా చూసుకావాలి అని రైతుల తోటి మాట్లాడారు. అదేవిధంగా ఎండలు ఎక్కవగా ఉన్నందుకు ఫస్ట్ ఎయిడ్ చికిత్స పరికరాలు ఓఆర్ఎస్ ప్యాకెట్లు కొనుగోలు కేంద్రంలో ఉండేటట్టు తగు జాగ్రత్తలు పాటించాలి, రైతులను ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి అని కొనుగోలు కేంద్రం కమిటీ మెంబెర్స్ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారి ఏ పి ఎం మధుసూదన్, సీసీ విజయలక్ష్మి, సి యఫ్ బానోతు లక్ష్మణ్ నాయక్, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు గుగులోతు సుధాకర్, రూప కమిటీ మెంబెర్స్ , తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, అంత్యోదయ కార్డ్స్, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసంలో 5శాతం ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం లొ 150 రోజుల పనిదినాలు కల్పించాలనీ అయన డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున వికలాంగుల సంఘం చేర్యాల మండలం అద్యక్షులు తుమ్మలపల్లి అనిల్ ఆద్వర్యంలో చేర్యాల మండలం లోని వికలాంగులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని మరియు మేము చేసే పోరాటాలకు సీపీఎం పార్టీ మాకు మద్దతు తెలియజేయాలని , కొరుతు స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయం కు చేరుకొని సిద్దిపేట జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వికలాంగులను ఉద్దేశించి మల్లారెడ్డి మాట్లాడుతు వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని అన్నారు. 16నెలల పాలనలో వికలాంగులకు ఇచ్చిన ఎ ఒక్క హామీని ఎందుకు అమలు చేయలేదని ఆయన ప్రశ్నించారు. 24.85లక్షల పెన్షన్స్ వెంటనే మంజూరు



చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలని, చేర్యాల లో వారికీ కమ్యూనిటి భవనం నిర్మించాలనీ అయన డిమాండ్ చేశారు,అలాగే వికలాంగులు చేసే కార్యక్రమాలకు, పోరాటాలకు సిపిఎం పార్టీ తరుపున ఎల్లప్పుడూ అండదండలు, సహాయ సహకారాలు అందిస్తామని వికలాంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సిద్ధిపేట జిల్లా కమిటి సభ్యులు కొంగరి వెంకట్ మావో, సిపిఎం చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ కుమార్, బోయినీ మల్లేశం, తాడూరు నర్సింలు, యాడారం బ్రమ్మయ్య, వికలాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలోని చెరువుకుంటలన్నింటికీ... ఎఫ్టీఎల్ బఫర్ జోన్ హద్దులు ఫిక్స్ చేయాలి....

### రంగప్ప చెరువు వెలసిన అక్రమ వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించాలి....

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ పట్టణంలోని 6 చెరువు కుంటలకు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ పరిధిని నిర్ణయించి హద్దులు ఏర్పాటు చేసి చెరువు సికాల ఆనుకొని ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలో ఉన్న అక్రమ లేఅవుట్ లేని వెంచర్ల ప్లాట్ల రాళ్లను తొలగించి చెరువుకుంటల పరిరక్షణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ... సిపిఎం జనగామ పట్టణ కమిటీ శుక్రవారం రోజు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన్ భాషా కు మెమోరాండం తోపాటు జనగామ పట్టణంలో వివిధ ప్రజా సమస్యల పైన కూడా మెమోరాండం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ... నేటి తరానికి భవిష్యత్తు తరాల కోసం నీటి వనరుల పరిరక్షణ కోసం చెరువు కుంట శిఖం భూములను చెరువుకుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉన్నదని



అన్నారు జనగామ పట్టణంలో ఉన్న ఆరు చెరువుకుంట శికాలలో ఇప్పటికే మూలోని కుంట బతుకమ్మ కుంట బండకుంట ప్రభుత్వ అవసరాల తో పాటు ఇతర ప్రజల అవసరాల కోసం ఈ కుంటలు మొత్తం పోయాయి అని అన్నారు. 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రంగప్ప చెరువు చుట్టూ ఇల్లువెలసి అలాగే ఎఫ్టిఎల్ బఫర్ జోన్ పరిధిలోని భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు యదేచ్ఛగా ప్లాట్లు చేసి రోడ్లు వేసి అక్రమార్కులు విక్రయించారు అని తెలిపారు. దీనివల్ల చెరువు సైజు గినదినం తగ్గిపోతూ నీటి నిల్వ సామర్థ్యం తగ్గిందన్నారు. అలాగే కలెక్టర్ కార్యాలయం పక్కన ఉన్న గార్లకుంట,కొత్తకుంట లో దట్టమైన మురికి కంప చెట్లు మొలసి పాములు విషపురుగులకు ఆవాసంగా మారిపోయింది.అందుకోసం చెట్లను తొలగించి కట్టల మరమ్మతులు చేసి నీటి నిల్వ ఉండే విధంగా చూడాలని కోరారు. చెరువు కుంటలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి పరచాలని అని తెలిపారు. నిత్యం వేలాదిమంది జనగామ పట్టణానికి విద్యా వైద్యం వ్యాపారం తదితర అవసరాల కోసం వచ్చే బాణాపురం ఎల్లంల రోడ్డు అండర్ ప్రోస్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని అంతేకాకుండా వందలాది కుటుంబాలు నివాసం ఉంటున్న బాణాపురంలో స్మశాన వాటిక లేక ప్రజల అవస్థలు పడుతున్నారు. స్మశానక వాటిక కోసం రంగ చెరువు శిఖంలో భూమి కేటాయించాలని ఏసి రెడ్డి నగర్ డబల్ బెడ్ రూమ్ కాలని ప్రజలకు మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని మూడో విడత ఇందిరమ్మ స్థలాలలో ఇల్లు కట్టుకున్న ఇండ్లకు ఇంటి నెంబర్లు వేసి కరెంటు సౌకర్యం మంచినీటి వసతులు కల్పించాలి జనగామ పట్టణంలో కోతులు కుక్కలను నివారించే ప్రజలను రక్షించాలని డిమాండ్ చేస్తూ వివిధ సమస్యలపై మెమోరాండాల ఇచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బొట్ల శ్రావణ్, పాము శ్రీకాంత్, ధర్మబిక్షం నాయక్, పల్లెర్ల లలిత, పందిళ్ళ కళ్యాణి, ఎర్ర రజిత, మేడ ఆనంద్, గుండె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మణాపురం ప్రాజెక్టు పనుల్లో నాణ్యత లేదు

- అధికారుల కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో పనుల్లో జాప్యం
- సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు



కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి



**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండల పరిధిలోని లక్ష్మణాపురం ప్రాజెక్టు పనుల తీరును శుక్రవారం సిపిఐ పార్టీ నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ ఆర్ అంజయ్య చారి మాట్లాడుతూ ఇరిగేషన్ డిపార్ట్మెంటల్ అధికారులు జేఈ, డిఈ, ఎఈ ల పర్యవేక్షణ లేదని, పనులలో నాణ్యత లేదన్నారు. ముందు తరాల కోసం నిర్మించే ఈ ప్రాజెక్టు పనులు నాణ్యతతో నిర్మించకుండా పర్యవేక్షణ లేకుండా పనులు జరుగుతున్నాయని అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ప్రాజెక్టు పనులు పర్యవేక్షణ చేసి అధికారులపై తగు చర్యలు తీసుకొని బిల్లు ఆపేయాలని డిమాండ్ చేశారు. వీరి వెంట సిపిఐ మండల పార్టీ కార్యదర్శి సుదనబోయిన రమేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు జనం పాట జగన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఊరిపాక వెంకటయ్య నేతాళ్ల రాజు, మండల కార్యవర్గ సభ్యులు కోరే సత్తయ్య, అగ్గిరాజు, దశరథ, గుడ్డేటి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుంది






- భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం కలుగుతుంది
- మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్

**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ధరణి స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పి,కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టం అమలు చేస్తున్నామని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు అన్నారు.శుక్రవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని రైతువేదిక లో భూభారతి చట్టంపై రైతులకు అవగాహన నిర్వహించిన సదస్సుకు ముఖ్యఅతిథిలుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి - బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్,జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లు,పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే - బిఎల్ఆర్ మాట్లాడుతూ చట్టంలోని సెక్షన్లు,వాటి వివరాలను రైతులకు వివరించారు.గతంలోని బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. రైతులకు న్యాయం జరగలేదన్నారు.ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొన్నారని,ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు.ప్రతీ గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ నాయకులు మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సతీష్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ కార్తికేయ టౌన్షిప్ నందు ఖమ్మం జిల్లా కళాకారుల సంఘం కార్యదర్శి ఆరెంపుల



సతీష్ ఇటీవల ఖమ్మం రూరల్ మండల చింతపల్లి దగ్గర యాక్సిడెంట్ కు గురై ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 3000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు నారపొంగు కోటేశ్వరరావు టేకుమట్ల శ్రీనివాస్ ఆంజనేయులు సిద్దు వేణు వినయ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణలో ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు అనేక సమస్యలతో సతమంతమవుతున్నారు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఖమ్మం నూతన కలెక్టరేట్ నుంచి ఉద్యోగస్తులు భారీ ర్యాలీతో టీఎన్జీవో ఆఫీస్ కు తరలివచ్చి ఉద్యోగస్తుల సదస్సుకు హాజరైనారు. తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ పై న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పలు ప్రాతినిధ్యాలతో నిత్య కార్యాచరణలో ఉంటున్నది. ప్రభుత్వం సత్వరమే ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు తీవ్రతరం చేయబడతాయని ఈ సందర్భంగా జాయింట్ యాక్షన్ కమిటీ ప్రభుత్వానికి విన్నవించారు. ఉద్యమాల పురిటిగడ్డ ఖమ్మం జిల్లాలో తెలంగాణ రాష్ట్రంలోనే మొట్టమొదటిగా ఉద్యోగుల సదస్సు శుక్రవారం టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు. ఈ సదస్సుకు తెలంగాణ జాయింట్ యాక్షన్



రాష్ట్ర కమిటీ చైర్మన్ శ్రీ మారం జగదీశ్వర్ సెక్రెటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వారితోపాటు టీజీఈ జేఏసీ రాష్ట్ర కార్యవర్గ నాయకత్వం ఖమ్మం జిల్లా నాయకత్వం గుంటుపల్లి శ్రీనివాసరావు కాస్తాల సత్యనారాయణ మోదుగు వేలాద్రి మన ఉద్యోగం జేఏసీ నాయకులు సంఘాలు నాయకులు ఖమ్మం



జిల్లా ఉద్యోగులు గెజిటెడ్, నాన్ -గెజిటెడ్, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, కాంట్రాక్ట్ మరియు ఔట్ సోర్సింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున బైక్ ర్యాలీలో పాల్గొని సదస్సుకి హాజరైనారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

## -టీజీ ఓ చైర్మన్ మారం జగదీశ్వర్




**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని టీజీఈ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ అన్నారు. నిన్న ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడాతూ ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో ఉద్యోగుల సమస్యలు పరిష్కరిస్తామని అనేక హామీలు ఇచ్చిన ప్రస్తుతం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఉద్యోగులు ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామని ధోరణిలో ఉన్నా కూడా ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం ఉద్యోగ సంఘాల సమస్యల పరిష్కరించేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని ఇప్పటివరకు కేబినెట్ సబ్ కమిటీ ఉద్యోగస్తులతో సమావేశం నిర్వహించలేదని వారు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యమాలను దఫాల వారీగా చేస్తామని తెలిపారు. ఈ మీడియా సమావేశంలో జేఏసీ జిల్లా చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు జిల్లా కన్వీనర్ కస్తాల సత్యనారాయణ ఉపాధ్యాయ సంఘం నాయకులు షేక్ రంజాన్ ఎలమద్ది వెంకటేశ్వర్లు మోదుగు వేలాద్రి కోటపాటి రుక్మారావు వివిధ విభాగాల ఉద్యోగ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

## బిజెపి నియోజకవర్గ కన్వీనర్,సజ్జల నాగిరెడ్డి



**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**

కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని బిజెపి మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్, మాడ్గులపల్లి మండల ఇన్చార్జీ సజ్జల నాగిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కమిటీ కార్యవర్గం ఎంపికకై ఏర్పాటు చేసిన సమావేశంలో అయన పాల్గొని సభ్యులందరికి ఏకాభిప్రాయం తో మండల కమిటీ ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సజ్జల నాగిరెడ్డి మాట్లాడుతూ కష్టపడి పనిచేసే పార్టీ బలోపేతానికి కృషి చేసే కార్యకర్తలకు భారతీయ జనతా పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి మండలంలో బిజెపి పార్టీని మరింత పటిష్టం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటరెడ్డి,జిల్లా కౌన్సిల్ సభ్యుడు బొమ్మకంటి నరసింహ, మండల నాయకులు రాంరెడ్డి, పోరెడ్డి సత్యనారాయణ రెడ్డి, కడియం సైదులు, దారమళ్ల నాగరాజు, చిలుముల శ్రీనివాస్ రెడ్డి, బాల్నే కృష్ణారెడ్డి, రాచకొండ దశరథ, వీరబోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# ఛలో వరంగల్.. బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగసభను విజయవంతం చేయాలి









## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 25 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణము రెడ్డికాలనీ బిఆర్ఎస్ కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభ విజయవంతంపై మిర్యాలగూడ పట్టణ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశము శుక్రవారం నిర్వహించారు. సమావేశంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు మాట్లాడుతూ పార్టీ 25వ వసంతములోకి అడుగుపేడుతున్న సందర్భంగా అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభను ఎల్కతుర్తి క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించడానికి సన్నద్ధమైన విషయం అవగతమేనన్నారు. మిర్యాలగూడ నుంచి పెద్దఎత్తున సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలని క్యాడర్ కు పిలిపునిచ్చారు. కార్యక్రమములో యడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జునచారి, నల్లమోతు సిద్ధార్థ,ఎండి.మాక్దూమ్ పాషా, మాజీద్,షెహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్,ఎండి. ఇలియాస్ ఖాన్,తలకొల శ్రీధర్ రెడ్డి, సాధినేని శ్రీనివాస్ రావు, కుందూరు శ్యామ్ సుందర రెడ్డి, దినేష్ పార్టీ నాయకులు ఉన్నారు.

# దేశ ఐక్యతను దెబ్బతీసే చర్యలు సహించం

### కఠిన చర్యలకు కేంద్రం ఉపక్రమించాలి

### ఎలాంటి చర్యకైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుంది

### మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

దేశ ఐక్యతను దెబ్బతీసే ఎటువంటి కుట్రలనైనా గట్టిగా తిప్పికొట్టాలని కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మాజీ విదేశాంగ శాఖ మంత్రి సల్మాన్ ఖుర్షిద్ అన్నారు. ఇందుకోసం ఎలాంటి నిర్ణయమైనా కాంగ్రెస్ మద్దతు ఉంటుందని అన్నారు. ఉగ్రదాడులను తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు కొన్ని నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని సల్మాన్ ఖుర్షిద్ సూచించారు. హైదరాబాద్ వేదికగా గ్లోబల్ జస్టిస్, సమానత్వం, ప్రగతిశీల సహకారంపై 100కి పైగా దేశాల ప్రాతినిధ్యంతో ప్రొగ్రెసివ్ అలెయెన్స్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే భారత్ సమ్మిట్ 2025 సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇటీవల జరిగిన పహల్గాం ఉగ్రదాడి, తదనంతర పరిణామాలపై స్పందించారు. ఈ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్థాన్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలపై మాట్లాడుతూ ఇది తప్పుల గురించి మాట్లాడాల్సిన సమయం కాదు. జాతీయ ఐక్యతను ప్రదర్శించే సమయం. ఇది మన దేశంపై జరిగిన దాడి. మన సోదరభావం, సామరస్యత, సంస్కృతికి సవాల్. దేశ ప్రజలందరితో పాటు- రాజకీయ పార్టీలు పూర్తిస్థాయిలో ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని నిశ్చయించుకున్నాయి. దేశ ప్రయోజనాల కోసం కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ పూర్తిస్థాయి మద్దతు ఇస్తుందని తాము ఇప్పటికే చెప్పామన్నారు. ఈ సమయంలో కేంద్రం నుంచి నిర్దిష్టమైన, దృఢమైన చర్యలు ఉంటాయని ఆశిస్తున్నామని అన్నారు. పాక్‌తో సింధూ నదీ జలాల ఒప్పందాన్ని నిలిపివేయడంపై స్పందించిన ఖుర్షిద్.. పాక్‌ని దెబ్బకొట్టేలా ఇది కేవలం ఒక అడుగు మాత్రమే అని అన్నారు. కానీ, మనకు జరిగిన నష్టానికి ఇది ఓ నిర్ణయాత్మకమైన ప్రతిస్పందన అవుతుందని ఎవరూ విశ్వసించడంలేదని పేర్కొన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూడాల్సి ఉందని తెలిపారు. భాగమా? అని వస్తోన్న ప్రశ్నలకు స్పందిస్తూ.. ఇది ఎన్నికల ర్యాలీలు లేదా ఎన్నికల సమయం అని మేం అనుకోవడంలేదు.

# కాశ్మీర్‌లో ఆర్మీ ఆపరేషన్

## లష్కరేకమాండర్ అల్తాఫ్ హతం

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్‌లో ఉగ్ర మూకలపై భద్రతా దళాలు తుపాకులు గర్జిస్తున్నాయి. తాజాగా లష్కరే టాప్ కమాండర్ అల్తాఫ్ లల్లీని మట్టుబెట్టాయి. పహల్గాం దాడిలో పాల్గొన్న వారి కోసం జల్లెడపడుతున్న భద్రతా దళాలకు బందీపొరాలో అల్తాఫ్ ఆచూకీ తెలిసింది. శుక్రవారం ఉదయం ఆర్మీ-పోలీసు దళాలు జాయింట్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలో ఉగ్రవాదులను గుర్తించడంతో ఎన్‌కౌంటర్ మొదలైంది. తొలుత ఓ ఉగ్రవాది గాయపడ్డాడు. ఆ తర్వాత భద్రతా దళాల్లోని అధికారి బాడీగార్డులకు తూటాలు తాకాయి. ఈక్రమంలో అల్తాఫ్‌ను మట్టు-బెట్టాయి. ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కశ్మీర్‌లో అడుగుపెట్టిన వేళ ఈ ఎన్‌కౌంటర్ చోటు-చేసుకోవడం గమనార్హం. పహల్గాంలో ఉగ్రదాడి వెనక లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్ పాత్ర నేరుగా ఉన్నట్లు- దర్యాప్తు బృందాలు గుర్తించాయి. కశ్మీర్‌లో చురుగ్గా పనిచేస్తున్న మాడ్యూల్‌ను అతడే స్వయంగా నియంత్రిస్తున్నట్లు- గుర్తించారు. దీనిలో అత్యధిక మంది విదేశీ ఉగ్రవాదులు, కొందరు మాత్రమే స్థానికులు ఉండేటట్లు- చూసుకొన్నారు. వీరికి అండగా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, లాజిస్టిక్స్, దాక్కొనేందుకు ప్రదేశాలు ఏర్పాటు-చేసేందుకు కొందరు స్థానికులు పనిచేసేవారు. ఈ ఉగ్రబృందం కొన్నేళ్ల నుంచి ఇక్కడ చాలా దాడుల్లో పాల్గొంది. గత రెండేళ్లలో జరిగిన సోనమార్గ్, బూటపత్రి, గందర్బాల్ జరిగిన హైప్రొఫైల్ దాడుల్లో కూడా ఇవి పాల్గొన్నాయి. గతేడాది అక్టోబర్‌లో బూటపత్రిలో ఇద్దరు ఆర్మీ సిబ్బందిని హత్య చేసింది. అదే నెలలో సోనమార్గ్ సొరంగంలో పనిచేస్తున్న ఆరుగురు కార్మికులను కాల్చిచంపింది. ఈ ఉగ్ర బృందంలో కీలక సభ్యుడైన జునైద్ అహ్మద్ భట్ డిసెంబర్‌లో భద్రతా దళాలు దాచిగామ్ వద్ద ఎన్‌కౌంటర్ చేశాయి. మిగిలిన ఉగ్రవాదులు పారిపోయారు. ఆ తర్వాత ఈ బృందం చాలాకాలం అడవుల్లో ఎవరి కంటా పడకుండా గడిపింది. ఈ బృందం నేరుగా హాఫీజ్ సయీద్, అతడి డిప్యూటీ- సైఫుల్లా నుంచే ఆర్డర్లు తీసుకొనేది. ఇం-టె-లిజెన్స్ బృందాల అంచనాల ప్రకారం వీరికి భావజాలంతోపాటు- ఇతర ఏర్పాట్లు- వ్యూహాత్మకంగా సలహాలు, సూచనలు పాక్ ఇం-టె-లిజెన్స్ ఏజెన్సీ, మిలిటరీ నుంచి వచ్చేవని తెలిపారు. ఈ ఉగ్ర మూక పహల్గాంలో మూడు ప్రదేశాల్లో అత్యధికమందిని చంపారు. తొలుత ఒకచోట ఐదుగురిని కాల్చగా.. మైదాన ప్రాంతంలో ఇద్దరిని.. పారిపోయేందుకు యత్నించిన వారిలో చాలామందిని కంచె వద్ద హత్య చేశారు. ఈ ఉగ్రమూకలో హాషీమ్ ముసా, అలిభాయ్ పాక్ జాతీయులు. ఈ మొత్తం బృందంలో ప్రతి సభ్యుడిపైనా ప్రభుత్వం రూ.20 లక్షల రివార్డ్‌ను ప్రకటించింది.

## కాశ్మీరులో అలజడులే ఉగ్రవాదుల లక్ష్యం

### రైల్వే ఆస్తులు, కశ్మీర్ పండిట్లు లక్ష్యం

### దాడులపై నిఘావర్గాల అంచనా

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాశ్మీర్‌లో విధ్వంసం సృష్టించే లక్ష్యంతో ఉగ్రవాదులు ప్రణాళికలు రచించినట్లు తెలుస్తోంది. ఇటీవల దాది కూడా ఇందులో భాగమని భావిస్తున్నారు. అక్కడ సాధారణ పరిస్థితిలు రాకుండా చూడడమే వీరి లక్ష్యమని తెలుస్తోంది. రైల్వే మౌలిక సదుపాయాలు, కశ్మీరీ పండిట్‌లతోపాటు కశ్మీర్ లోయలో పనిచేస్తున్న స్థానికేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు దాడులకు ప్రణాళికలు వేస్తున్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. దీంతో భద్రతా దళాలు మరింత అప్రమత్తమైనట్లు-అధికారులు వెల్లడించారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం నిఘా వర్గాలు ఈ విషయాలను పసిగట్టినట్లు తెలిసింది. జమ్మూ కశ్మీర్‌లో పనిచేసే స్థానికేతరులను ఉగ్రవాదులు లక్ష్యంగా చేసుకున్నట్లు- నిఘా వర్గాలు వెల్లడించాయి. ముఖ్యంగా అక్కడ పనిచేస్తున్న రైల్వే ఉద్యోగుల్లో ఎక్కువ మంది ఇతర రాష్ట్రాల నుంచి వెళ్లినవారే. దీంతో దాడుల ముప్పు దృష్ట్యా రైల్వే భద్రతా సిబ్బంది తమ బ్యారక్‌ల నుంచి బయటకు రాకుండా ఉండాలని అధికారులు సూచించారు. మరోవైపు కశ్మీరీ పండిట్‌ల లక్ష్యంగా దాడులు చేసేందుకు పాకిస్థాన్ ఐఎస్ఐ ప్రణాళికలు వేస్తున్నట్లు- నిఘా వర్గాలు గుర్తించాయి. వీరితోపాటు- శ్రీనగర్, గాందెర్బల్ జిల్లాల్లోని పోలీసు సిబ్బందికి కూడా హెచ్చరికలు జారీ చేశాయి. ఉగ్రదాడుల ముప్పు పొంచి ఉందన్న వార్తల నేపథ్యంలో భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయి. రైల్వే ప్రాజెక్టులను ధ్వంసం చేసే ప్రయత్నాలను అడ్డుకునేందుకు స్థానిక పోలీసులతో సమన్వయం చేసుకుంటూ ఆర్పీఎఫ్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వచ్చినట్లు- సమాచారం.

*"He has made everything beautiful in its time"*
*(Ecclesiastes 3:11)*

# Mathangi's *Wedding Invitation*



## Dr. Spoorthi BDS
With
## Prashanth Jonnada
Msc., UK

*On one of the most Special days of your life.*
*Best of Luck for a happy and prosperous*
*Wedding two people who truly deserve each other...*

*Elder Son of*
**Jonnada Joseph - Santhosha**
**Jeshwanth**
*C/o. Muchintala, Shamshabad, Ranga Reddy Dist.*

**Date & Timings :**
**On Saturday, 26.04.2025 @ 10.30 am**

**Venue :**
## KLCC CONVENTIONS
12-6/1/2, NH 44, Shamshabad, Ranga Reddy Dist., Hyderabad.

*With Best Compliments From...*

Bollam Eliezer - Helen Mary
Bade Samuel Kumar - Dr.Ravali Stella

Mathangi Danaiah - Nagamma
Ajay Kumar, Chanti, Anusha

Kandukuri Janaki Ramulu - Sunitha
Puneeth Menon, Purvitha, Bikshamamma

Mathangi Srinivas - Swapna
Vinay Kumar, Vikitha - Krishna

Siripangi Suresh - Chamanthi
Snigdha, Shreyansh

Baluguri Raja Rathnam - Rani
Shragvi, Prashastha

Mondikanthi Kranthi -Padma
Chaitra, Charan Tej

PR Elisha - Kalamma Family

*Reporter's of Akshitha Dialy...*

| | | | | |
|---|---|---|---|---|
| J. Nageshwar | P. Surender | Abdul Saleem | K. Kumar | Md. Mansoor |
| B. Rama Krishna | B. Linga Swamy | M. Ramesh | S. Venkatesh | V. Sanjiva Reddy |
| Shaik Khasim | Kurma Raju | D. Rambabu | Ch. Yobu Raju | A. Usha Bhaskar |
| Pasha | K. Janaki Ramulu | K. Madhu | G. Srinivasulu | Yadagiri |
| Chiranjeevi | A. Sambaiah | Jubbur Kumar | Sd. Abdul Jani Miya | Singam Arun |
| V. Venkatesh | P. Vidya Sagar | P. Ramachandru | P. Simhadri | Laxman Rathod |
| Reddy Bixam | R. Sampath Kumar | A. Prashanth | S. Madhu | Basavaiah |
| | | | | Mahipal Reddy |

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

**SPOORTHI PUBLICATIONS**
Akshitha Group of News Papers

**SPOORTHI EMPOWERING SKILLS**
(Spoorthi Yuvajana Sangham)
Hyderabad, Telangana

AKSHITHA TV



*Invited By :*
Mr. Das Mathangi - Mrs. Vijaya Kumari
Mr. Srujan Kumar - Mrs. Steffi
Cont. 9000 556 444, 9493 556 444

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073